నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామక్రిష్ణ సంపుటి: 11 సంచిక: 482 మంగళవారం, 24 సెప్టెంబర్, 2024 పేజీలు - 8 వెల : 3/-





## స్పెన్సర్స్ సూపర్ మార్కెట్లలో
# క్లియరెన్స్ సేల్ జాతర

- గల్లీకో సూపర్ మార్కెట్
- ఏరియాకో హైపర్ మార్కెట్
- అందరూ వాటికే అలవాటు
- స్పెన్సర్స్ సూపర్ మార్కెట్ మాత్రం షాకింగ్ డెసిషన్
- త్వరలోనే స్పెన్సర్స్ మార్కెట్ మూసేయనున్నట్లు తెలుస్తోంది
- ప్రతి ప్రొడక్ట్ మీద 40 శాతానికి పైగా డిస్కౌంట్
- భారీ డిస్కౌంట్లతో స్టోర్లకు ఎగబడుతున్న జనం




# బాధ్యులు ఇంజనీర్లు..



- ప్రాథమికంగా 20 మంది గుర్తింపు.. వీరిలో ఏఈఈ నుంచి ఈఎన్సీ వరకూ!
- మేడిగడ్డ కుంగుబాటుపై క్రమశిక్షణ చర్యలు
- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ యోచన
- ఉద్దేశపూర్వకంగానే విచారణను తప్పుదోవ
- పట్టించడానికి ప్రయత్నించారని గుర్తింపు
- విజిలెన్స్ మధ్యంతర నివేదికలో ఇదే ప్రస్తావన
- నెలాఖరుకు పూర్తిస్థాయి నివేదిక ఇచ్చే చాన్స్
- విచారణకు కాగ్ అధికారిని పిలవాలని నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 23 : మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు ప్రాథమికంగా ఇంజనీర్లను బాధ్యులను చేయనున్నారా!? ఇప్పటి వరకూ పూర్తయిన విచారణ ప్రకారం.. ఏఈఈ నుంచి ఈఎన్సీ వరకూ దాదాపు 20 మంది ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలని భావిస్తున్నారా!? ఈ ప్రశ్నలకు 'ఔను' అనే అంటున్నాయి కమిషన్ వర్గాలు! పలువురు ఇంజనీర్ల అవినీతి, అలసత్వం బ్యారేజీల వైఫల్యానికి కారణమని భావిస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే, విచారణను తప్పుదోవ పట్టించిన, నేరపూరితంగా వ్యవహరించిన ఇంజనీర్లపై క్రమశిక్షణ చర్యలకు సిఫారసు చేసే యోచనలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఉంది. అవినీతి నిరోధక చట్టం కింద వీరిపై క్రిమినల్ కేసుల నమోదుకు ప్రభుత్వానికి సిఫారసు చేయాలని యోచిస్తోంది.

అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టుతో ముడిపడిన కేసులో ఉన్న ఇంజనీర్లపై కఠిన చర్యలకు ఉపక్రమించాలని, వీరికి పదోన్నతులు కూడా ఇవ్వరాదంటూ ప్రభుత్వానికి లేఖ రాయాలని యోచిస్తున్నట్లు సమాచారం. కొంతమంది ఇంజనీర్లు ఉద్దేశపూర్వకంగానే విచారణను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించారని కమిషన్ ఇప్పటికే గుర్తించింది. ఇందులో భాగంగానే, తాము అడిగిన డాక్యుమెంట్లు ఇవ్వకుండా సహాయ నిరాకరణ చేశారని, విచారణలోనూ సహకరించలేదని గుర్తు చేస్తోంది. నిజానికి, మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు దాదాపు 33 మంది ఇంజనీర్లను బాధ్యులను చేస్తూ నీటిపారుదల శాఖ ఓ జాబితా సిద్ధం చేసింది. బ్యారేజీ వైఫల్యానికి ఇంజనీర్లు కారణమంటూ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కూడా ఇప్పటికే మధ్యంతర నివేదికను సమర్పించింది.

# సన్నం, దొడ్డు వడ్లు వేర్వేరుగా కొనుగోలు



- 7,139 కేంద్రాలు.. 91 లక్షల టన్నుల ధాన్యం అంచనా
- సన్నాలకు ఈ సీజన్ నుంచే రూ.500 బోనస్
- బకాయిలున్న మిల్లర్లకు ధాన్యాన్ని ఇచ్చేది లేదు
- పొరుగు రాష్ట్రాల నుంచి రాకుండా చెక్‌పోస్టులు
- జనవరి నుంచి సన్న బియ్యం పంపిణీ మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, సెప్టెంబరు 23 సన్న వడ్లు, దొడ్డు వడ్లకు వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్యాచరణ ప్రణాళికను కూడా సిద్ధం చేసింది. వచ్చే జనవరి నుంచి ప్రజాపంపిణీ వ్యవస్థ(పీడీఎస్) ద్వారా సన్నబియ్యం పంపిణీకి సమాయత్తమవుతున్న ప్రభుత్వం.. ఈ సారి అక్టోబరు మొదటి వారం నుంచే ధాన్యం సేకరణను ప్రారంభించాలని భావిస్తోంది. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 7,139 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి 91.28 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు ప్రణాళిక రూపొందించింది.

# ధూల్‌పేట లేడీ డాన్ అరెస్ట్..




- ఐటీ ఉద్యోగులే ఆమె టార్గెట్..
- కథ మామూలుగా లేదుగా..!

# పట్టా కోసం డిగ్రీ.. పొట్టకూటి కోసం మినీ డిగ్రీ!



- సరికొత్త కోర్సులను తెస్తున్న ప్రభుత్వం
- విద్యార్థులకు ఉద్యోగం గ్యారంటీ
- ఫైనాన్స్, బీమాలో నైపుణ్య శిక్షణ..
- 18 ఇంజనీరింగ్, 20 డిగ్రీ కాలేజీల్లో
- 10 వేల మంది విద్యార్థులకు ట్రైనింగ్
- ఈ విద్యా సంవత్సరం నుంచే అమల్లోకి
- రేపు ప్రారంభించనున్న సీఎం రేవంత్

హైదరాబాద్, సెప్టెంబరు 23 : "ప్రస్తుతం డిగ్రీలు పూర్తి చేసుకున్నవారు పట్టాలు మాత్రమే పొందుతున్నారు. పొట్టకూటి కోసం కావాల్సిన ఉద్యోగాలు మాత్రం సాధించలేకపోతున్నారు. పరిశ్రమల అవసరాలకు సరిపడేలా నైపుణ్యాలు పెంచుకుంటే ఉద్యోగాలు సులభంగా సాధించవచ్చు" ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదేపదే చెప్పే మాటలివి. ఈ దిశగా విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త నిర్ణయం తీసుకుంది.

# యూట్యూబ్ న్యూస్ చానల్స్ గుర్తింపు అక్రిడిటేషన్ల జారీ పై సమావేశం

- హెూటల్ టూరిజం ప్లాజా లో చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం
- యూట్యూబ్ చానెల్స్ నిర్వాహకులు పలు సూచనలు చేశారు.
- పత్రికలకు ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్, టీవీ చానల్స్ కు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ బ్రాడ్కాస్టింగ్ గుర్తింపు అవసం




# రాజకీయాల కోసం ఆస్పత్రులను వాడుకోవడమా?

- బీఆర్ఎస్ హయాంలో వైద్యరంగం నిర్వీర్యం
- సౌకర్యాలు, అధ్యాపకులు లేకుండానే కాలేజీల ఏర్పాటు
- మేం వచ్చాక వాటిని భర్తీ చేస్తున్నాం
- కేటీఆర్‌పై మంత్రి దామోదర ఫైర్



# పట్టా కోసం డిగ్రీ.. పొట్టకూటి కోసం మినీ డిగ్రీ!

డిగ్రీతోపాటు నైపుణ్యాలను పెంచుకునేందుకు ప్రత్యేకంగా మినీ డిగ్రీని కూడా ప్రవేశపెట్టనుంది. ఇందులో భాగంగా బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 ఇంజనీరింగ్ కాలేజీలు, 20 డిగ్రీ కాలేజీల్లో.. 10 వేల మంది విద్యార్థులకు ఈ కోర్సులను అందించనున్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవ తీసుకుని పారిశ్రామికవేత్తల భాగస్వామ్యంతో దీనిని అమలు చేస్తున్నారు. ఈ విద్యాసంవత్సరం (2024–25)నుంచే అందుబాటులోకి రానున్న ఈ కొత్త విద్యావిధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం ప్రారంభించనున్నారు. ప్రస్తుతం ఐటీ, అనుబంధ రంగాల్లో నిపుణులకు ప్రపంచ వ్యాప్తంగా భారీ డిమాండ్ ఉంది. గత కొన్నేళ్లుగా హెచ్‌ఎస్‌బీసీ, జేపీ మోర్గాన్, స్టేట్ స్ట్రీట్, మాస్ మ్యూచువల్, లండన్ స్టాక్ ఎక్స్ఛేంజీ వంటి బీఎఫ్‌ఎస్‌ఐ గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు దేశంలో దాదాపు 5 లక్షల ఉద్యోగాలు సృష్టించాయి. బీఎస్‌ఎఫ్‌ఐ రంగంలో పేరొందిన కంపెనీలన్నీ ఇప్పటికే హైదరాబాద్‌ను కీలకమైన వ్యాపార కేంద్రంగా గుర్తించాయి. అందుకే కొత్తగా ఏర్పడే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లతో రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు భారీగా ఉంటాయని ప్రభుత్వం అంచనా వేసింది. అయితే ఈ కోర్సులు భారీ ఖర్చులతో కూడుకున్నవి కావడంతో.. విద్యార్థులపై భారం పడకుండా కంపెనీలను భాగస్వామ్యం చేస్తోంది. కంపెనీల సామాజిక బాధ్యత (సీఎస్‌ఆర్) కార్యక్రమంలో భాగంగా వీటిని చేపట్టనుంది. యువతకు రెగ్యులర్ డిగ్రీతో పాటుగానే నైపుణ్య డిగ్రీ కోర్సును మినీ డిగ్రీ పేరుతో అందించాలని నిర్ణయించింది. ఇందుకోసం తెలంగాణ ఉన్నత విద్యామండలి ఇటీవలే బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (బీఎఫ్‌ఎస్‌ఐ) సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఈ మినీ డిగ్రీ ప్రోగ్రామ్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి డిజైన్ చేసింది. ఈ విద్యా సంవత్సరంలో 5వేల మంది ఇంజనీరింగ్, మరో 5వేల మంది ఇతర డిగ్రీ విద్యార్థులకు కలిపి.. మొత్తం 10 వేల మంది విద్యార్థులకు ఈ వర్క్ కోర్సు నేర్పిస్తారు. ఇప్పటికే వివిధ సంస్థలతో సంప్రదింపులు జరిపిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు.. ఈ ప్రోగ్రాం నిర్వహణకు ఇక్విప్ అనే సంస్థను ఖరారు చేశారు. తొలి విడతగా ఈ సంస్థ రూ.2.5 కోట్లను ప్రభుత్వానికి అందించేందుకు సిద్ధపడింది.

ప్రతి ఏటా 10 వేల మంది విద్యార్థులకు మూడేళ్లపాటు అవసరమయ్యే రివాల్వింగ్ ఫండ్‌ను ఈ సంస్థ సమీకరిస్తుంది. కాగా, డిగ్రీ కాలేజీల్లో బీఎఫ్‌ఎస్‌ఐ కోర్సులో భాగంగా స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్ కోర్సు (ఎస్‌ఈసీ), జనరిక్ ఎలెక్టివ్స్ పాఠ్యాంశాలను పరిచయం చేస్తారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో దీనిని మైనర్ డిగ్రీ ప్రోగ్రామ్‌గా, యాక్సిలరేటెడ్ కోర్సుగా అందిస్తారు. ఈ కోర్సులకు సంబంధించిన సిలబస్, పాఠ్యాంశాలు ఇప్పటికే సిద్ధమయ్యాయి. ఈ పాఠ్య ప్రణాళికను బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఆమోదించింది. డిగ్రీతోపాటు ఈ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు పట్టా, ఇంటర్న్‌షిపతోపాటు ఉద్యోగం లభించేలా ఈ ప్రోగ్రామ్‌ను రూపొందించారు.

# సన్నం, దొడ్డు వడ్లు వేర్వేరుగా కొనుగోలు

ఈ ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 4,496 సెంటర్లు, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో 2,102 సెంటర్లు, ఇతరుల ద్వారా మరో 541 సెంటర్లు.. మొత్తం 7,139 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. మరోవైపు, రైస్ మిల్లుల్లో పాత ధాన్యం నిల్వలున్న నేపథ్యంలో 40 లక్షల టన్నుల ధాన్యం నిల్వచేయటానికి గోదాములను కూడా ఏర్పాటు చేశారు. సాధారణంగా ఖరీఫ్ ధాన్యం సేకరణ అక్టోబరు చివరి వారం నుంచి మొదలవుతుంది. అయితే, ముందస్తుగా వరి నాట్లువేసి, వరి కోతలు ముందుగా జరిగే ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని ప్రైవేటు ట్రేడర్లు రైతులను మోసం చేయకుండా అక్టోబరు మొదటి వారం నుంచే ధాన్యం సేకరణ ప్రారంభించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. అక్టోబరు మొదటి వారంలోప్రారంభమై... జనవరి నెలాఖరు వరకు ధాన్యం సేకరణ జరగనుంది. ఖరీఫ్‌లో సాగుచేసిన మొత్తం 60.39 లక్షల ఎకరాల వరి విస్తీర్ణంలో.. 36.80 లక్షల ఎకరాల్లో సన్నరకాలు వేయగా 88.09 లక్షల టన్నుల సన్న ధాన్యం దిగుబడి వస్తుందని, 23.58 లక్షల ఎకరాల్లో రైతులు దొడ్డు రకాలు సాగుచేయగా.. 58.18 లక్షల టన్నుల దొడ్డు ధాన్యం దిగుబడి వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. దొడ్డు రకాలను కనీస మద్దతు ధర(ఎమ్మెస్పీ)కు కొనుగోలు చేయనున్నారు. 2024–25 సీజన్‌కు గాను వరి ధాన్యం సాధారణ రకానికి క్వింటాలుకు రూ.2,300, ఏ–గ్రేడు ధాన్యానికి రూ.2,320 చొప్పున మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే, ఈ ఎమ్మెస్పీ కంటే సన్నాలకు క్వింటాలుకు రూ.500 అదనంగా బోనస్ చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఖరీఫ్ సీజన్ నుంచే ఆ నిర్ణయాన్ని అమలు చేయనుంది. ఈ లెక్కన సన్నరకాలకు క్వింటాలుకు రూ.2,800 వరకు ఉంటుంది. అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించం గతంలో ప్రభుత్వం నుంచి ధాన్యం తీసుకొని మిల్లింగ్ చేసి బియ్యం ఇవ్వకుండా డిఫాల్టర్ల జాబితాలో ఉన్న రైస్‌మిల్లర్లకు ఈసారి ఖరీఫ్ సీజన్ ధాన్యం ఇచ్చేది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.

కస్టమ్ మిల్లింగ్ రైస్ టార్గెట్ పూర్తిచేయకుండా అక్రమాలకు పాల్పడిన రైస్‌మిల్లర్లను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఖరీఫ్ ధాన్యం సేకరణపై ఉత్తమ్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, అధికారులు ప్రతి క్షణం అప్రమత్తంగా వ్యవహరించి సేకరణ లక్ష్యాన్ని పూర్తిచేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా సరిహద్దుల్లో చెక్ పోస్టులను ఏర్పాటుచేయాలన్నారు. వేరే రాష్ట్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఖరీఫలో సేకరించిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి.. జనవరి నుంచి రేషన్ కార్డుల్లో ఉన్న లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు.

# బాధ్యులు ఇంజనీర్లు..

పూర్తిస్థాయి నివేదిక అందించడానికి మరి కొంత గడువు కావాలని కోరగా.. పత్రాలన్నీ ఇస్తే వైఫల్యానికి కారణాలను తామే తే ల్చుకుంటామని కమిషన్ స్పష్టం చేసినట్లు తెలిసింది. దీంతో, ఈ నెలాఖరుకల్లా నివేదిక అందించడానికి విజిలెన్స్ అంగీకారం తెలిపింది. మరోవైపు, కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను తమకు అందించాలని నీటిపారుదల శాఖను మరోమారు కమిషన్ ఆదేశించింది. బ్యారేజీల నిర్మాణానికి సంబంధించిన ప్లేస్‌మెంట్ రిజిస్టర్, ఎం–బుక్ (మెజర్‌మెంట్ బుక్)లు కూడా ఇవ్వాలని తేల్చి చెప్పింది. రెండు రోజులుగా జరిగిన క్రాస్ ఎగ్జామినేషన్‌లో వీటి ప్రస్తావన ఎక్కువగా రావడంతో.. నిజానిజాల నిర్ధారణకు వీటిని తెప్పించుకోవడమే మేలని కమిషన్ నిర్ణయించింది. విచారణకు కాగ్ అధికారులు కాళేశ్వరం ప్రాజెక్టుపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) ఇప్పటికే విచారణ నివేదిక ఇచ్చింది. ప్రాణహిత–చేవెళ్ల ఎత్తిపోతల పథకాన్ని చేపట్టకుండా.. రీ ఇంజనీరింగ్ చేసి, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. ఆర్థిక అవకతవకలు, తప్పుడు నిర్ణయాలను కడిగి పారేసింది. ఈ నేపథ్యంలోనే, కాగ్‌కు చెందిన అధికారిని పిలిపించి, సమాచారం సేకరించాలని కమిషన్ నిర్ణయించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇప్పటికే పలువురు ఇంజనీర్లను క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మంగళవారం నుంచి శనివారం వరకూ దాదాపు మరో 40 మంది ఇంజనీర్లను క్రాస్ ఎగ్జామినేషన్ చేయాలని కమిషన్ నిర్ణయించింది. ఈ జాబితాలో మాజీ ఈఎన్‌సీతోపాటు పలువురు అధికారులు ఉండనున్నారు. అనంతరం ఐఏఎసలు, మాజీ ఐఏఎసలుబీ ఆ తర్వాత కీలక ప్రజా ప్రతినిధులకు సమన్లు పంపించనుంది. లాయర్ లేకుండానే క్రాస్ ఎగ్జామినేషన్ ఇకనుంచి న్యాయవాది లేకుండా స్వయంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేయాలని జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ నిర్ణయించింది. వాస్తవానికి శుక్ర, శనివారాల్లో మొత్తం 18 మందిని క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. కమిషన్ లాయర్‌ను సమకూర్చుకుంటే ప్రతివాదులు కూడా లాయర్లను తెచ్చుకుంటున్నారని, దాంతో, రోజుకు ఒక్కరిని కూడా క్రాస్ ఎగ్జామినేషన్ చేయలేకపోతున్నామని కమిషన్ భావిస్తోంది. లాయర్లను అనుమతించడమంటే... విచారణ ప్రక్రియను మరింత జఠిలం, వాయిదా వేయడమే అవుతుందనే అభిప్రాయంతో కమిషన్ ఉంది.

# యూట్యూబ్ న్యూస్ చానల్స్ గుర్తింపు అక్రిడిటేషన్ల జారీ పై సమావేశం

యూట్యూబ్ న్యూస్ చానల్స్ గుర్తింపు అక్రిడిటేషన్ల జారీ, తదితరాలకు, నియమ నిబంధనలు, అనుసరించాల్సిన విధివిధానాలపై, తెలంగాణ మీడియా అకాడమీ సోమవారం హోటల్ టూరిజం ప్లాజా లో చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ప్రముఖ సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు, యూట్యూబ్ చానెల్స్ నిర్వాహకులు పలు సూచనలు చేశారు.రౌండ్ టేబుల్ సమావేశంలో దాదాపు 50 మంది సీనియర్ జర్నలిస్టులు, సంపాదకులు,యూట్యూబ్ ఛానల్ ప్రతినిధులు వాటి వ్యవస్థాపకులు హాజరయ్యారు. పత్రికలకు ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్, టీవీ చానల్స్ కు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ %డ% బ్రాడ్కాస్టింగ్ గుర్తింపు, కంపెనీ ఆక్ట్ కింద నమోదు కావటం యూట్యూబ్ న్యూస్ చానెల్స్ కి కూడా అవసరమని అభిప్రాయపడ్డారు. న్యూస్ వెబ్సైట్లకి కూడా అలాంటి నియమనిబంధనలే ఉన్నాయన్నది గుర్తు చేశారు. యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపుకు అనుసరించాల్సిన అంశాల పై ఈ కార్యక్రమంలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ విషయాలు కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశాలు అయినందున వాటిని అమలుపర్చాల్సిన కర్తవ్యం యూట్యూబ్ చానెల్స్ పై ఉందని సమావేశం అభిప్రాయబడింది. అకాడమీ ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం పట్ల సమావేశంలో పాల్గొన్న వాళ్ళందరూ హర్షం వెలిబుచ్చారు. ఇంకా దీనిపై నిర్దిష్ట చర్యలు జరపడానికి మరిన్ని చర్చలు జరపాలని, రౌండ్ టేబుల్ లో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణలో ఇది మొదటిదని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ అంశం పై ఇంకా లోతైన చర్చ జరగాల్సి ఉందన్నారు.భావస్వేచ్ఛకు ఉన్న పరిమితులకు లోబడి, జర్నలిజం వృత్తికి అనుగుణంగా, ఎప్పటికప్పుడు వార్తలు, చర్చా గోష్టిలు, ఇంటర్వ్యూలు, ప్రత్యేక కథనాలు ప్రసారం చేస్తున్న యూట్యూబ్ సంస్థలను మాత్రమే మీడియా సంస్థలుగా గుర్తించవచ్చనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సబ్ స్క్రయిబర్స్, వ్యూస్ ని ప్రధాన క్రైటేరియగా తీసుకోరాదని, ఎందుకంటే అంగట్లో సరుకుల్లాగా వాటి విక్రయం జరుగుతుందని పలువురు అభిప్రాయ పడ్డారు. వ్యక్తిగత ఎజెండాలతో, ద్వేషాలతో, కక్ష్యపూరిత ధోరణులతో, సమాజాన్ని తప్పు ద్రోవ పట్టించే వైఖరితో ప్రసారాలు చేస్తున్న వారిని పరిగణలోకి తీసుకోకపోవడం మంచిదనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. ఎలాంటి చట్టబద్ధత లేకుండా యూట్యూబ్ ప్లాట్ ఫామ్ లు సృష్టించి, హద్దు అదుపు లేకుండా చెలామణి అవుతున్న వారికి గుర్తింపు ఇవ్వడం ద్వారా మీడియా వ్యవస్థకు మచ్చ కలుగుతుందని, ఇందుకుగాను సంస్థ రిజిస్ట్రేషన్, లేబర్ లైసెన్స్, పోస్టల్ లైసెన్స్, ట్రేడ్ మార్క్ లైసెన్స్, జీఎస్టీ రిజిస్ట్రేషన్, కార్యాలయ నిర్వహణ తీరు, సిబ్బంది తదితర అంశాలను పరిశీలించాలనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. యూట్యూబర్స్ చేస్తున్న ప్రసారాలు జర్నలిజం నైతిక ప్రమాణాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సియాసత్ మేనేజింగ్ ఎడిటర్, ఎమ్మెల్సీ ఆమెరలి ఖాన్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కే. శ్రీనివాస్ , ముఖ్యమంత్రి సి పి ఆర్ ఓ, అయోధ్య రెడ్డి, మీడియా అకాడమీ పూర్వాధ్యక్షులు అల్లం నారాయణ, ప్రముఖ జర్నలిస్టులు దిలీప్ రెడ్డి, కట్టా శేఖర్ రెడ్డి, పద్మజా షా, ఎం. ఏ. మాజీద్, కరుణాకర్ దేశాయ్, జర్నలిస్ట్ నాయకులు విరహత్ అలీ, సోమయ్య, పలు యూట్యూబ్ ఛానల్ల ప్రతినిధులు, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్, మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# రాజకీయాల కోసం ఆస్పత్రులను వాడుకోవడమా?

హైదరాబాద్, సెప్టెంబరు 23 : రాజకీయం కోసం బీఆర్‌ఎస్ ఆస్పత్రులను వేదికగా వాడుకుంటోందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ ఆస్పత్రి మరణాలను ప్రభుత్వ వైద్యుల వైఫల్యంగా చిత్రీకరించడం బీఆర్‌ఎస్ అజ్ఞానానికి నిదర్శనమన్నారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో వైద్య రంగాన్ని నిర్వీర్యం చేసిందని, తాము వ్యవస్థను గాడిలో పెడుతున్నామని పేర్కొన్నారు. గాంధీ ఆస్పత్రిపై బురదజల్లే ప్రయత్నాలను మానుకోవాలని డాక్టర్లు విజ్ఞప్తి చేసినా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తలకు ఎక్కడం లేదని మండిపడ్డారు. తప్పుడు సమాచారంతో ట్వీట్ చేసి, అడ్డంగా దొరికిపోయిన కేటీఆర్.. తన తప్పును కవర్ చేసుకునేందుకు ఫ్యాక్ట్ ఫైండింగ్ పేరిట డ్రామాలాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాలనా వైఫ్యల్యాలను పది నెలల ప్రభుత్వానికి ఆపాదిస్తున్నారని దుయ్యబట్టారు. బీఆర్‌ఎస్ హయాంలో 2017లో కోటి మెటర్నిటీ ఆస్పత్రిలో మూడు రోజుల్లో ఆరుగురు బాలింతలు.. అదే ఏడాది ఐదు రోజుల వ్యవధిలో నిలోఫర్ దవాఖానాలో ఐదుగురు బాలింతలు మృత్యువాత పడ్డారని పేర్కొన్నారు. 2022లో కుటుంబ నియంత్రణ కోసం డీపీఎల్ పద్ధతిలో చేసిన ఆపరేషన్‌లతో నలుగురు మహిళలు మరణించారని.. దీంతో ఆ పిల్లలు అనాథలయ్యారన్నారు. 2019 జూన్, జూలైలో డెంగ్యూ మరణాల సంఖ్య వందకు పైగా ఉందని.. బీఆర్‌ఎస్ నిర్వాకం వల్ల పేదలకు వైద్యం అందని ద్రాక్షగా మిగిలిందన్నారు. ఆరోగ్యశాఖలో ఖాళీలకు బాధ్యులెవరు? అని మంత్రి ప్రశ్నించారు. మూడేళ్లలో హడావుడిగా 25 మెడికల్ కళాశాల ఏర్పాటుకు జీవోలు ఇచ్చి చేతులు ఎత్తేశారన్నారు. కొత్త కళాశాలలకు 3,368 మంది టీచింగ్ స్టాఫ్ అవసరమైతే, కేవలం 1078 మందిని మాత్రమే భర్తీ చేశారన్నారు. అధ్యాపకులు, సౌకర్యాలు లేకుండానే మొక్కుబడిగా మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ ఎస్ దక్కుతుందని విమర్శించారు.

# స్పెన్సర్స్ సూపర్ మార్కెట్లలో క్లియరెన్స్ సేల్ జాతర

హైదరాబాద్ నగరంలోని స్పెన్సర్స్ మార్కెట్లలో గత కొంత కాలంగా క్లియరెన్స్ సేల్ నడుస్తోంది. అన్ని ప్రోడక్ట్స్ మీద ఏకంగా 40 శాతానికి పైగా డిస్కౌంట్ ప్రకటించారు. దీంతో.. జనాలు స్పెన్సర్స్ మార్కెట్లకు ఎగబడుతున్నారు. అయితే.. అసలు విషయమేంటంటే.. స్పెన్సర్స్ మార్కెట్లు త్వరలోనే కనుమరుగు కాబోతున్నాయి. ఇప్పటికే నగరంలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న స్పెన్సర్స్ మార్కెట్లు మూతపడగా.. ముషీరాబాద్ స్పెన్సర్స్‌తో పాటు అక్కడక్కడ కొన్ని స్టోర్లు ఇంకా ఓపెన్ ఉన్నాయి. అయితే.. అక్టోబర్ 31వ తేదీ నుంచి హైదరాబాద్‌లోని అన్ని స్పెన్సర్స్ మార్కెట్లు మూతపడనున్నట్టు సమాచారం. అయితే.. కేవలం హైదరాబాద్‌లోనే కాదు.. తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా ఉన్న అన్ని స్పెన్సర్స్ మార్కెట్లలో క్లియరెన్స్ సేల్ నడుస్తోంది. స్టోర్లలో ఉన్న సరుకులు, ఇతర సామాగ్రిని తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. ప్రతి ప్రోడక్ట్ మీద 40 శాతం వరకు డిస్కౌంట్ పెట్టటంతో.. మార్కెట్లకు ఎగబడుతున్నారు. గతకొన్ని రోజులుగా ఈ క్లియరెన్స్ సేల్ నడుస్తుండగా.. కస్టమర్లకు మెసేజ్‌ల ద్వారా ఈ సమాచారాన్ని అందిస్తున్నారు స్టోర్ల నిర్వాహకులు. అయితే.. స్టోర్లు మూసేస్తున్నట్టు జనాలకు సమాచారం ఇవ్వకూడదని మేనేజ్మెంట్ నుంచి స్టాఫ్ కు స్పష్టమైన ఆదేశాలున్నట్టు తెలుస్తోంది. అయితే.. కొన్ని స్టోర్ల బయట మాత్రం.. స్టోర్ క్లోజ్డ్ అనే బోర్డులు దర్శనమిస్తున్నాయి. సాధారణంగా.. హైదరాబాద్ నగరవాసులకు స్పెన్సర్స్ సూపర్ మార్కెట్లు సుపరిచితమే. అందులోనూ మూషీరాబాద్ స్పెన్సర్స్ మార్కెట్ ప్రత్యేకం. నగరంలో మొదటి స్పెన్సర్స్ మార్కెట్ అయిన ఈ సూపర్ మార్కెట్‌లో కిరాణ సరుకులు, బట్టలు, ప్లాస్టిక్ సామాగ్రితో పాటు మద్యం కూడా దొరకటం గమనార్హం. అది కూడా కల్తీ లేని మద్యం దొరుకుతుందని చాలా మంది భావిస్తుంటారు. అందుకే.. ముషీరాబాద్ స్పెన్సర్స్ మార్కెట్‌కు కస్టమర్ల తాకిడి ఎక్కువగా ఉండేది. అయితే.. కోవిడ్ తర్వాత లోకల్ మార్కెట్లు, సూపర్ మార్కెట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకురావటంతో.. స్పెన్సర్స్ హైపర్ మార్కెట్ స్టోర్లకు కస్టమర్లు చాలా వరకు తగ్గిపోయినట్టు తెలుస్తోంది. దీంతో.. యాజమాన్యానికి గిట్టుబాటు కాకపోవటమే కాకుండా.. నష్టాలు కూడా వస్తున్నాయని సమాచారం. ఈ కారణంగానే.. రెండు తెలుగు రాష్ట్రాల్లో స్టోర్లన్నింటినీ మూసేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే.. ఈ విషయంపై స్పెన్సర్స్ యాజమాన్యం అధికారికంగా ఎలాంటి ప్రకటన ఇప్పటివరకు ఇవ్వకపోవటం గమనార్హం.

# ధూల్‌పేట లేడీ డాన్ అరెస్ట్..

హైదరాబాద్‌లో మరో లేడీ డాన్ అరెస్టయింది. ఐటీ ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి దందా నడిపించిన సంధ్యాబాయిని పోలీసులు అరెస్ట్ చేశారు. ధూల్‌పేటలో జోరుగా సాగుతున్న గంజాయి దందాలో కీలకంగా వ్యవహరిస్తూ.. ధూల్‌పేట్ లేడీ డాన్‌గా చలామణి అవుతున్న సంధ్యాబాయిని ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆమె దగ్గరి నుంచి 2 కిలోల గంజాయిని సీజ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి తెచ్చి ఈ లేడీ డాన్ హైదరాబాద్‌లో అమ్ముతున్నట్టు పోలీసులు గుర్తించారు. ధూల్‌పేట్ కేంద్రంగా గంజాయి దందా నడిపిస్తోన్న సంధ్య బాయి.. ఐటీ సెక్టార్‌లో పని చేసే ఉద్యోగులే టార్గెట్‌గా చేసుకుని యాపారం చేస్తోంది. సాఫ్ట్ వేర్ ఉద్యోగులకు సంధ్యబాయి గంజాయి అమ్ముతున్నట్లు పోలీసులకు విశ్వసనీయం సమాచారం అందింది. పక్కా సమాచారంతో దాడి చేసిన పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. సంధ్య బాయిని ధూల్?పేట్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించారు. అయితే.. గత కొంత కాలంగా చేస్తున్న ఆపరేషన్ ధూల్ పేటలో భాగంగా.. లేడీ డాన్ సంధ్యాబాయిని పోలీసులు అరెస్ట్ చేయటంతో.. మిగతా చిన్నా చితక గంజాయి వ్యాపారుల గుండెల్లో గుబులు మొదలైంది. డ్రగ్స్ ఫ్రీ సిటీగా హైదరాబాద్‌ను మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి సంకల్పించిన విషయం తెలిసిందే. అంతేకాదు.. మాదకద్రవ్యాలను కట్టడి చేయటమే కాదు.. పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు అమలు చేయాలని పోలీస్ శాఖకు కఠిన ఆదేశాలు కూడా ఇచ్చారు. ఈ క్రమంలోనే.. హైదరాబాద్‌లో ఏ మూల గంజాయి వాసన వచ్చినా.. పోలీసులు వాలిపోయి.. ఎంత పెద్ద స్మగ్లర్ అయినా.. పట్టుకుని కటకటాల్లోకి నెడుతున్నారు. ఇందులో భాగంగానే.. ఈరోజు ధూల్ పేట లేడీ డాన్ సంధ్యాబాయి కూడా అరెస్టయి ఊచలు లెక్కపెడుతోంది. మరోవైపు.. హైదరాబాద్?లో గంజాయి దందాకు కేరాఫ్? అడ్రస్‌గా ధూల్?పేట్ ప్రాంతం మారిపోయింది. నగరం మొత్తం ధూల్ పేట నుంచే సరుకు సప్లై అవుతుందన్న టాక్ కూడా గట్టిగానే నడుస్తోంది. దీంతో.. పోలీసులు ధూల్ పేట మీద ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగానే.. జూలై 24, 2024న “ఆపరేషన్ ధూల్?పేట” పేరుతో ఆ ఏరియాను మొత్తం జల్లెడ పట్టారు. ధూల్?పేట?లోని అనుమానిత ప్రాంతాల్లో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. గంజాయి అమ్మకాలు చేపట్టిన పాత నేరస్తులతో పాటు కొత్తగా గంజాయి దందాలో దిగినట్టుగా సమాచారం ఉన్నవారి ఇళ్లల్లోనూ సోదాలు నిర్వహించారు. ధూల్?పేట్?లో జుమ్మెర బజార్, దేవీ నగర్, చక్కెర వాడి, జుంగూర్ బస్తి, సేవాదళ్ ఇమ్లీబాగ్, బలరాం గల్లి మాగ్ర, గంగాబౌలి, మతింఖానా, చుడ్నీకి బట్టి లాంటి అన్ని ప్రాంతాలను పోలీసులు జల్లెడ పట్టారు. 8 ప్రత్యేక బృందాలతో 50 మందికిపైగా పోలీసులు కలిసి ఈ తనిఖీలు నిర్వహించారు.

# నల్ల చెరువులో హైడ్రా కూల్చివేతలను పరిశీలించిన ఎంపీ ఈటల రాజేందర్



కూకట్ పల్లి సెప్టెంబర్ 23 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి నల్ల చెరువు లో హైడ్రా కూల్చివేతలు స్థలానికి స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పరిశీలించారు . అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా పాలన అంటే ప్రజలను కాపాడే విధంగా ఉండాలని ప్రజా వ్యతిరేక విధానాలతో వారిని ఇబ్బంది పెట్టొద్దని ఆరోపించారు. తెలంగాణలోని ఇతర ప్రాంతాల నుండీ ఇక్కడికు వలసవచ్చి వడ్డీలకు రుణాలు తెచ్చుకొని చిన్న చిన్న వ్యాపారాలను చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. మధ్యతరగతి ప్రజలను కనీస సమయం కూడ ఇవ్వకుండా ఎలాంటి నోటీస్ ఇవ్వకుండ వారికి సంబంధించినటువంటి విలువైన సామాగ్రిని ధ్వంసం చేశారని మండిపడ్డారు. వారికి భవిష్యత్తు లేకుండా చేసినటువంటి చర్య చాలా దుర్మార్గమన్నారు. అదేవిధంగా సంపన్నులు కబ్జా చేసినటువంటి చెరువులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా పొట్టకుటి కోసం పది మందికి ఉపాధి కల్పిస్తూ ఆశ్రయమిస్తున్నటువంటి వారిపై ఇలాంటి అమానుష చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కచ్చితంగా నీకు వారి గోస తలుగుతుందని తెలియజేశారు. బాధితులకు అండగా ఉంటామని వారికి కంపెన్సేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వారికి న్యాయం జరిగేదాకా పోరాడుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్నపల్లి సూర్యారావు, కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, స్థానిక నాయకులు శ్రీనివాస్ గౌడ్, అనంత నాగరాజు, దుర్గ ప్రసాద్, శంకర్ రెడ్డి, చంద్రప్రకష్ రెడ్డి నల్ల చెరువు పట్టదారులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు సమాచారంతోనే హైడ్రా కూల్చివేతలు:తహశీల్దార్ రాధా



అమీన్ పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్: ముందస్తు సమాచారమిచ్చిన తర్వాతే ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా సహకారంతో కూల్చివేతలు చేపట్టామని అమీన్ పూర్ తహశీల్దార్ రాధా చెప్పారు. ఈ భవనాలపై 2022 నుంచే రెవెన్యూ శాఖ పోరాటం చేస్తోందని, పలుమార్లు కూల్చివేసినా ఆ యజమానులు పట్టించుకోకుండా నిర్మాణాలు చేశారన్నారు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ తహశీల్దార్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన తహశీల్దార్ రాధా నిన్న పటేల్ గూడ,కిష్టారెడ్డిపేట గ్రామాల్లో హైడ్రా కూల్చివేతలపై మాట్లాడారు. ఒక్కరోజులో నోటీసులిచ్చి మరుసటి రోజు కూల్చివేస్తున్నారంటూ తప్పుడు ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారన్నారు. కిష్టారెడ్డిపేటలోని 164 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో మూడు భారీ భవనాలు, పటేల్ గూడ సర్వే నంబర్ 12, 208 ఇల్లీగల్ లే అవుట్ లో నిర్మించిన 26 ఇళ్లను కూల్చివేశామన్నారు. మరో ఐదు ఇళ్లల్లో నివాసం ఉంటున్నారని వాటిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. వీటిపై మూడేళ్లుగా రెవెన్యూ శాఖ పలుమార్లు నోటీసులు ఇచ్చి చర్యలు సైతం తీసుకుందన్నారు. ప్రభుత్వం, హైడ్రా పూర్తి సహకారంతో పూర్తిగా నేలమట్టం చేశామని, ప్రభుత్వ అధికారులు చాలా విశ్వసనీయతతో పనిచేస్తామన్నారు. ప్రజలు సహకరిస్తే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూసే బాధ్యత మాది అని తహశీల్దార్ రాధా చెప్పారు. మున్ముందు మరిన్ని కూల్చివేతలు ఉండనున్నట్లు తెలిపారు.

# ఇస్నాపూర్ లో వైభవంగా వినాయక నిమజ్జనం



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: పటాన్చెరు మండల్ ఇస్నాపూర్ గ్రామ పరిధిలో శాంతి యూత్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జనం శోభాయాత్ర అత్యంత వైభవంగా జరిగింది కళాకారుల ఆటపాటలు, యువకుల డాన్సులు, కేరళ వారి డబ్బు డప్పు సప్పులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బూరిగారి విజయలక్ష్మి వెంకటరెడ్డి,తాజా మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం, తాజా మాజీ సర్పంచ్ శోభ కృష్ణారెడ్డి ,బూరిగారి కార్తీక్ రెడ్డి, నరేందర్ రెడ్డిలు హాజరయ్యి పూజలు చేశారు. లడ్డు వేలం పాటలో మహేందర్ ముదిరాజ్ 70 వేలకు,రెండవ లడ్డు తరుణ్ 49 వేలకు, మూడవ లడ్డు మణికంఠ ముదిరాజ్ లక్ష ఐదు వేలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా శాంతి యూత్ యువజన సంఘం వారు మాట్లాడుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయక ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని తెలిపారు.

# తూప్రాన్ మండలంలో 436.20 ఎకరాలు భూ సేకరణకు ఆదేశాలు జారీ

**– తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి**



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మండలంలో ఆర్ ఆర్ రోడ్డుకు 436.20 ఎకరాల భూ సేకరణ చేయుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గెజిట్ విడుదలైనట్లు తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి తెలిపారు. భారత ప్రభుత్వం,తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్ నగరం చుట్టూ ప్రాంతీయ వలయ రహదారి నిర్మాణం చేయుటకు నిర్ణయించి కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో గల జాతీయ రహదారుల నిర్మాణం ప్రాధికారిక సంస్థ నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ నగరానికి ఉత్తర భాగమున సుమారు 158 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేయుటకు సంగారెడ్డి నుండి చౌటుప్పల్ వరకు గల రహదారిలో తూప్రాన్ డివిజన్ పరిధిలో భూ సేకరణకు ఆదేశాలు వచ్చాయన్న తూప్రాన్ ఆర్డిఓ జయచంద్రారెడ్డి తెలిపారు.తూప్రాన్ మండలంలోని వట్టూర్ 32.37 ఎకరాలు,నాగులపల్లి 116.20 ఎకరాలు,ఇస్లాంపూర్ 100 ఎకరాలు,దాతర్ పల్లి 1.30 ఎకరాలు, గుండ్రెడ్డిపల్లి 57.30 ఎకరాలు,కిష్టాపూర్ 0.13 ఎకరాలు,వెంకటాయపల్లి 42.30 ఎకరాలు,నర్సంపల్లి 73.28 ఎకరాల భూమి గ్రామాల పరిధిలోగల హెక్టార్ల 1376 నుండి 616 ( 436.20) ఎకరాల భూ సేకరణకై 2 సెప్టెంబర్ 2022 రోజున కేంద్ర ప్రభుత్వం 3. ఏ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లుగా తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. గెజిట్ నోటిఫికేషన్ ఆధారంగానే సుమారుగా తూప్రాన్ మండల వ్యాప్తంగా 133.42 హెక్టార్లు అనగా 329.54 ఎకరాల భూమికి 3 డి తేది 8 ఆగస్టు,2023 రోజున భారత ప్రభుత్వం తరఫున నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు.దీని ప్రకారం భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వము,కేంద్ర ప్రభుత్వములు ఉమ్మడిగా సంప్రదింపులు జరిపి మార్కెట్ విలువ ప్రకారం పరిహారాన్ని నిర్ధారణ చేసిన తర్వాత రైతులకు నష్టపరిహార చెల్లింపులు చేస్తామన్నారు.ఆ తర్వాత 38.04 హెక్టార్లు అనగా 93.95 ఎకరాలు అదే రేటు ప్రకారము చెల్లింపులు జరుగుతాయన్నారు. ఈ ప్రక్రియ జరుగుటకు 2 లేదా 2 నెలల సమయం పడుతుందన్నారు. మిగిలిన 6.716 హెక్టార్లు అనగా 16.58 ఎకరాల లో 3.8 సార్లు అనగా 9.38 ఎకరాల భూమికి అదనపు 3.ఎ ప్రకటన గురించి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా పిడిఐ గజ్వేల్ అధికారులకు ప్రతిపాదనలు పంపమన్నారు.మిగిలిన భూమి 2.9 హెక్టార్లు అనగా 7.163 ఎకరాలు ఏజెన్సీ ద్వారా సర్వే చేసిన తర్వాత భూసేకరణ చేస్తామని తెలిపారు.

# దళిత జర్నలిస్టులందరూ 27న రవీంద్ర భారతికి తరలి రావాలి



వాస్తవ తెలంగాణ న్యూస్ పుల్కల్ లి రిపోర్టర్ రవికుమార్ లి సంగారెడ్డి జిల్లాదళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 27న రవీంద్ర భారతి లో జరిగే దళిత జర్నలిస్టు చైతన్య సభ కార్యక్రమానికి ప్రతి మండలం నుండి దళిత జర్నలిస్టులందరూ 27వ తేదీన ఉదయం 9 గంటలకు అందరూ న్యూ బస్టాండ్ వద్దకు రాగలరు ఇక్కడి నుండి 9 గంటల 30 నిమిషాలకు రవీంద్ర భారతికి టాటా సుమోలు బయలుదేరడం జరుగుతుందని సంగారెడ్డి జిల్లా దళిత జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు తలారి యాదగిరి తెలిపారు

# చేగుంట మండల కేంద్రంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమర్జనం.



చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్. మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో, వినాయక నవరాత్రి ఉత్సవాలను పునస్కరించు కొనీ, ఆదివారం 15 రోజుల వినాయక నిమజ్జనం, అంగరంగ వైభవంగా అంబేద్కర్ యూత్ నిర్వహించడంజరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, అయిత పరంజ్యోతి, తెలంగాణ జర్నలిజం రాష్ట్ర అధ్యక్షుడువెంకటేష్, పల్లె క్రాంతి కుమార్, మంచి కట్ల వంశీ, సంద్రు శ్రీకాంత్, సుంద్రు రవి, డిష్ రాజు, ఎర్ర యాదగిరి, యూత్ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# డంపింగ్ యార్డ్ పనులను నిలిపివేయండి ఎమ్మెల్యే జిఎంఆర్ కి వినతి

గుమ్మడిదల, వాస్తవ తెలంగాణ న్యూస్: డంపింగ్ యార్డ్ పనులను నిలిపివేయాలని కోరుతూ ఎమ్మెల్యే జిఎంఆర్ కు గుమ్మడిదల మండల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పరిధిలోని ప్యారా నగర్ లో ఏర్పాటు చేయనున్న గ్రేటర్ హైదరాబాద్ జిహెచ్ఎంసి డంపింగ్ యార్డును తక్షణమే నిలిపివేయాలని కోరుతూ సోమవారం గుమ్మడిదల మండల నాయకులు స్థానిక శాసనసభ్యులు గుడెం మహిపాల్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అడవి ప్రాంతం పచ్చటి వాతావరణంతో కూడిన గుమ్మడిదల మండలంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం కారణంగా పూర్తిగా కలుషితంగా మారుతుందని అన్నారు. తద్వారా రైతులు నష్టపోవడమే కాక మండల ప్రజలు సైతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని వాపోయారు. రైతులను మండల ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఈ డంపింగ్ యార్డ్ ఇక్కడ ఏర్పాటు చేయకుండా తక్షణమే పనులను నిలిపివేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ ను కోరుతూ వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పాలకవర్గం స్పందించి డంపింగ్ యార్డ్ ఇక్కడ ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, నాయకులు దేవేందర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, చెన్నం శెట్టి సూర్యనారాయణ, బుచ్చ గారి చంద్రారెడ్డి,అమ్మగారి రవీందర్ రెడ్డి, నల్తూరి యాదగిరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ కార్యాలయంలో ఇస్నాపూర్ గ్రామస్తులు ధర్నా

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 496లో హెచ్ఎండిఏ కేటాయించిన భూములను వెనక్కి ఇవ్వాలని కోరుతూ గ్రామస్తులు కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. గ్రామంలో పేదలకు ఇవ్వాల్సిన 27 ఎకరాల భూమిని ఏ క్రాంతి వినతి పత్రం సమర్పించారు.



# 60శాతం కాలేయం దానం.. మహిళ మృతి

కర్ణాటకలోని మంగళూరులో 33 ఏళ్ల అర్చన కామత్ అనే మహిళ తన కాలేయంలో 60% దానం చేసిన కొన్ని రోజుల తర్వాత మరణించింది. లెక్చరర్‌గా పని చేస్తున్న అర్చనకు 4 ఏళ్ల కుమారుడు ఉన్నాడు. శస్త్రచికిత్స అనంతరం ఇన్ఫెక్షన్‌కు గురై ఆమె చనిపోయినట్లు సమాచారం. కాగా తన అత్త సోదరిని సొంత అమ్మలా భావించి ఆమె కాలేయాన్ని దానం చేసినట్లు తెలుస్తోంది. ఆమె త్యాగాన్ని నెటిజన్లు ప్రశంసిస్తూ విచారం వ్యక్తం చేస్తున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో చేగుంట మండలం చందాయపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 2005- 2006 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం తూప్రాన్ మండలం నర్సాపూర్ రోడ్ లో నీ మినీ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించారు. సుమారు ఈ ఆత్మీయ సమ్మేళనానికి 50 మంది పూర్వ విద్యార్థుల హాజరై చిన్ననాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అను భూతి పొందారు. చిన్ననాటి చిలిపి చేష్టలు మదిలో కదలాయన్న అనుభూతిని పొందుతూ సంతోషంగా ఒక్కరి ఒక్కరు పలకరింపులు ఆలింగనాలు చేసుకున్నారు. ప్రస్తుత జీవిస్తున్న పరిస్థితులలో వారి జీవితాల లో జరుగుతున్న సాధక బాధకాలను ఒకరికొకరు కబుర్లు చెప్పుకుంటూ సంతోషంగా ఆనందంగా సమ్మేళనం లో పాల్గొన్నారు.

# వెన్నెల గడ్డ చెరువులో ఎఫ్ టి ఎల్ లో నిర్మాణలపై ఫిర్యాదు చేసిన ఆకుల సతీష్




కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు కుత్బుల్లాపూర్ సర్కిల్ నెంబర్ 25 జీడిమెట్ల గ్రామం వెన్నెలగడ్డ చెరువు 38 ఎకరాలలో విస్తరించి ఉన్నది. వెన్న చెరువు విస్తీర్ణంలో ఎనిమిది ఎకరాలు కబ్జా చేసుకుని కాంపౌండ్ వాల్స్ నిర్మాణం కాకుండా, 2023 సంవత్సరంలో జిహెచ్ఎంసి అధికారులు చెరువు ఎఫ్ టి ఎల్ /బఫర్ జోన్ లో నాలుగు నిర్మాణాలకు ఇన్స్టంట్ అనుమతుల అంటూ ఇరిగేషన్ అధికారుల ఎన్ఓసి లేకుండానే మంజూరు/నిర్మాణం ఎలా సాధ్యం అని మరియు వెన్న చెరువు ఎఫ్టిఎల్/ బఫర్ జోన్ లో ఎంఎల్ఏ అండదండతో అక్రమ నిర్మాణాలు అనుమతులు జరుగుతున్న ఇరిగేషన్ %రాజు% రామారావు (రిటైర్) చర్యలు తీసుకోకుండా సహకరించడం పై తక్షణమే చర్యలు తీసుకొని, చెరువులో నిర్మాణాలు కూల్చివేసి, మున్సిపల్ ఇరిగేషన్ అధికారులు/ అక్రమ నిర్మాణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ కి మరియు జోనల్ కమిషనర్కి ఫిర్యాదు చేయడం జరిగింది.

# డ్వాక్రా మహిళా సభ్యురాలి పై సిఏ విచక్షణారహితంగా దాడి...



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : డ్వాక్రా మహిళా గ్రూపు సభ్యురాలని డబ్బులు కట్టలేదని ఇంటిలోకి వెళ్లి దాడి చేసిన సంఘటన మెదక్ జిల్లా తూప్రాన్ మండల పరిధిలోని వట్టురు గ్రామంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం సాయంత్రం 8:30 గంటల ప్రాంతంలో మహిళా గ్రూప్ సిఏగా పనిచేస్తున్న ఉద్యోగిని గ్రూప్ లోని ఒక సభ్యురాలైనా పాంబండ ప్రియాంక డబ్బులు కట్టలేదని వారి ఇంటికి వెళ్లి ఆమెను విచక్షణారహితంగా తిట్టుతూ చీపురుతో కొట్టుతూ, కాళ్లతో తంతూ ఆమెపై దాడి చేయడం జరిగింది. బాధితురాలు తక్షణమే తూప్రాన్ పోలీస్ స్టేషన్ కు వచ్చి ఆమెపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ మా కుటుంబ ఆర్థిక పరిస్థితులు అధ్వానంగా ఉండడంతో నా భర్తకు పనిలేనందున నేను గత మూడు నెలలుగా చిట్టి డబ్బులు కట్టలేదు. నేను గ్రూపులోని ఏజెంట్ తో ఈ విషయంపై గతంలో మాట్లాడినాను ఆమె సరేలే తర్వాత మిత్తితో సహా కట్టుమని నాకు హామీ ఇచ్చింది. కానీ గ్రూప్ లో సంతోష సిఏ గా పని చేస్తున్న ఉద్యోగిని వ్యక్తిగత దుషణతో కల్పించుకొని మా ఇంటికి రాత్రి పూట వచ్చి నాపై దాడి చేయడం అమానుషమని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు.

# ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్య తీర్చడానికి

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా అదనపు ఎస్.పి. .ఎస్.మహేందర్ .. ఈ రోజు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి . ఆదేశానుసారం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అదనపు ఎస్.పి.ఎస్.మహేందర్ నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నాము అని తెలియజేశారు.



## ప్రజా సమస్యలపై పర్యటించిన ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్ పల్లి సెప్టెంబర్ 24 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ అవంతి నగర్ తోటలో స్థానికుల సమస్యలపై అధికారులు, కాలనీవాసులతో కలిసి పర్యటించారు. కాలనీలలోని మంచినీటి సమస్య ఎదురవుతుందని అదేవిధంగా డ్రైనేజ్ రోడ్ల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు తెలిపారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాలనీవాసులకు మంచినీళ్లు సరిపోయే విధంగా వాటర్ వర్క్స్ అధికారులు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా డ్రైనేజీ,మంచినీటి పైప్ లైన్ కోసం తవ్విన రోడ్లకు మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్, సత్యం , తిరుపతి, నరసింహ రెడ్డి, వెంకటేశ్వరులూ, సుశీలు కుమార్ యాదవ దేవేందర్ , మహేందర్ మరియు జిహెచ్ఎంసి డి .ఈ, వాటర్ వర్క్స్ వి. ప్రకాష్ అధికారులు పాల్గొన్నారు

## అక్రమ డిప్రెషన్ లను రద్దు చేయాలని వినతి కలెక్టర్ వల్లూరు క్రాంతి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం నుంచి ఇతర మండలాలలోని పాఠశాలకు ఉపాధ్యాయులను అక్రమంగా డిప్యూటేషన్ వేసిన డీఈఓపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో కలెక్టర్ వల్లూరు ప్రాంతీయ సోమవారం వినతిపత్రం సమర్పించారు. సోమవారం వినతి పత్రం సమర్పించారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా కొందరు ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై వేరే చోటకు నియమించాలని తెలిపారు కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని వారికి కోరారు. డిప్యూటేషన్ పై డిఓపై చేసినటువంటి ఆరోపణలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వల్ల క్రాంతి సోమవారం తీన్మార్ మల్లన్న టీంకు తెలిపారు. అసలు తప్పు ఎవరు చేశారు ఏమి జరిగింది అనేది స్పష్టత రెండు రోజుల్లో ఇవ్వాలని ఆమె కోరారు. ఎవరు తప్పు చేసిన సహించేది లేదని నిబంధనలకు విరుద్ధంగా ఎవరు పనిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వల్లూరు ప్రాంతీయ తెలిపారు.



## ఘనంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

కూకట్ పల్లి సెప్టెంబర్ 23 (వాస్తవ తెలంగాణ ) ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ తో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి సోమవారం ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కి శాలువా కప్పి పూలబోకై అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి. సంజీవరావు, కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి , జి వి ఆర్, మార్కెట్ కమిటీ బోర్డు మెంబెర్స్ ఫణింద్ర కుమార్, దేవ సహాయం రవి, రేష్మ, దిండి అరవింద్ రెడ్డి, అబ్దుల్ బాకీ, మస్తాన్ రెడ్డి,కనకయ్య ముదిరాజ్, నితీష్ గౌడ్, మొయిజ్, రాజు ముదిరాజ్, మనీ,శ్రీకాంత్ గుప్తా, దగడ్ రాజు, సోను, శేషగిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, కుమ్మ బాబురావు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు ఎన్సిసి ఆధ్వర్యంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ తెలిపినారు. కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాన్ని స్వచ్ఛభారత్ అభియాన్ లో భాగంగా నిర్వహిస్తున్నదని తెలిపినారు. ఇందులో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్సిసి క్యాడేట్లు కళాశాలలో స్వచ్ఛభారత్ తో భాగంగా చెత్తాచెదారంను తొలగించడం జరిగిందని తెలిపినారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతామని, పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని తెలిపినారు. పర్యావరణ సమతుల్యతను కొనసాగించగలిగే అభివృద్ధిని సాధించాలంటే ఆరోగ్యవంతమైన పరిసరాలు అవసరమని దీనికి మన అందరము కృషిచేసి స్వచ్ఛభారత్ ను నిర్మించాలని తెలిపినారు. ఈ కార్యక్రమములో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయకుమార్, డాక్టర్ జోష్ణ డాక్టర్ వాణి డాక్టర్ జగదీశ్వర్ అదే విధంగా ఎన్సిసి అధికారి కెప్టెన్ డాక్టర్ విజయ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.



## ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టు ఎంపిక.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. సంగారెడ్డి లోని జూబ్లీ క్లబ్ లో ఉమ్మడి జిల్లా క్రికెట్ అండర్ 19 జట్టు ఎంపికను సోమవారం నిర్వహించారు. క్రికెట్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి రాజేంద్రరెడ్డి ఆధ్వర్యంలో వెంట్రుకలు జరిగాయి. మొత్తం 105 మంది క్రీడాకారులు పాల్గొన్నారు ఎంపిక చేసినట్లు రాజేందర్రెడ్డి తెలిపారు. నైపుణ్యం ఉన్నటువంటి ప్రతి క్రీడాకారుడు ముందంజలో ఉంటాడని ఆయన తెలిపారు. పట్టుదల కృషి అలాగే వారి యొక్క కాన్ఫిడెన్స్ ప్రకారం పని చేస్తే దీంట్లోనైనా విజయం సాధించ వచ్చని ఆయన తెలిపారు. 105 మందిలో 16 మంది మాత్రమే ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు ఎంపిక కావడం విశేషమని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఇక ముందు ముందు జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి వీరు ఎదగాలని రాష్ట్ర స్థాయి నుంచి స్టేట్ స్థాయికి ఎదగాలని ఆయన తెలిపారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ వారి ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ టౌన్ కమిటీ నియామకం

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:ఆదివారం రోజు రామగుండం మండలము మరియు రామగుండం కార్పొరేషన్ టౌన్,నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ వారి ఆధ్వర్యంలో కమిటీని నియమించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమం కు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు చంద్రగిరి వంశీ రాజు గారు విచ్చేసి పలు సూచనలు,విధి విధానాలు తెలియచేసారు .ఇట్టి కార్యక్రమంలో రామగుండం మండల్ ప్రెసిడెంట్ బండారి రమేష్ గారి ఆధ్వర్యంలో కమిటీని నియమించారు. అలాగే రామగుండం కార్పొరేషన్ టౌన్ ఏరియా ప్రెసిడెంట్ చెన్నోజు సందీప్ గారు కుడా కమిటీని నియమించుకోవడం జరిగినది. కమిటీ సభ్యుల వివరాలు మీడియా కు వెల్లడిచారు. 1 రామగుండం మండల కమిటీ : వైస్ ప్రెసిడెంట్: వేముల అంజయ్య 2 జనరల్ సెక్రటరి :అడప రాజబాబు(సూర్య మొబైల్స్ రాజు ) 3.కన్వీనర్ : సామ్రాట్ 4.కో కన్వీనర్:తాటికొండ అంజయ్య. రామగుండం కార్పొరేషన్ ఏరియా కమిటీ వివరాలు: 1.వైస్ ప్రెసిడెంట్: బైరిగొని వంశీ 2.జనరల్ సెక్రెటరీ:దేవునూరి సంతోష్ 3.ఉమెన్ కన్వీనర్: అంజలి ఏల్పుల 4.కో కన్వీనర్ : గంధం సాయి సుశీల్ 5.సోషల్ మీడియా కన్వీనర్:ఆడెపు సాయి ప్రణయ్.



## మాజీ శాసనసభ్యులు,పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ జన్మదిన వేడుకలు

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:రామగుండం నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం పాటుపడే ప్రజా నాయకుడు మాజీ శాసనసభ్యులు, %దీ=ూ% పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఘనంగా జన్మదిన వేడుకలు. %దీ=ూ% పార్టీ గంగానగర్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమ్మపరివార్ నిస్సహాయ పిల్లల కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక గోదావరిఖని పోచమ్మ దేవాలయం దగ్గర పారిశ్రామిక ప్రాంతంలోని నిస్సహాయ అనాధలకు అన్నదానం చేసి కేక్ కట్ చెయ్యటం జరిగింది, మరియు స్థానిక గాంధీ నగర్ లోని %వీణఎబొ% అనాధ పిల్లల ఆశ్రమం లోని పిల్లలకు పండ్లు పంపిణి చేసి కేక్ కట్ చెయ్యటం జరిగింది ఈ కార్యక్రమం పట్టణ కమిటీ అధ్యక్షులు అచ్చే వేణు అధ్యక్షతన జరగగా ఇంకా ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు తోకల రమేష్, పొలాడి శ్రీనివాస్ రావు, యాసర్ల రాజుకుమార్, పంజా అశోక్, సట్టు శ్రీనివాస్, దూట శేషగిరి, నూతి రాజకుమార్, ఓజ్జా కొమురయ్య,సకినాల ప్రతాప్ తోపాటు %దీ=ూ% పార్టీ నాయకులు పాల్గొన్నారు




## తిరుపతి లడ్డును కలుషితం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి: శంకర్‌పల్లి బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు బీర్ల సురేష్



శంకర్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ భారతీయులందరూ ఎంతో పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి లడ్డును కలుషితం చేసిన వారిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని శంకర్‌పల్లి మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు బీర్ల సురేష్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం పట్టణ కేంద్రంలో మాట్లాడుతూ పవిత్రమైన లడ్డు తయారీకి వినియోగించే నెయ్యిలో చేపల కొవ్వుతో పాటు ఇతర జంతువుల కళేబరాల నుంచి సేకరించిన నూనెను కలపడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వంలో ఉన్న ముఖ్య నాయకులు, అధికారులపై ప్రభుత్వం అతి కఠినాత్మకంగా విచారించి వారిని బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా కుట్ర చేసిన వారి ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరాదని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా ఉండడం కోసం బాధ్యులైన వారిని రాళ్లతో కొట్టి చంపాలని సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 20 లక్షల దేశవాళీ గోవులను కొండపై పెంచితే ఇలాంటి కల్తీలను అడ్డుకట్ట వేయవచ్చని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకొని వెంటనే నిందితులను అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంలో జరిగిన కల్తీ

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంలో జరిగిన కల్తీ విషయమై దేశవ్యాప్తంగా హిందువులు ఏకం కావాలని ఈ చర్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని హిందూ ధర్మ రక్షణ బోర్డు ఏర్పాటు చేయాలని జంగమ అర్చక పురోహితసంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు సంఘం సభ్యులు ఉదయం 11 గంటలకు శ్రీ బసవేశ్వర ఆలయం సదాశివపేట నందు అపచార ప్రాయశ్చిత్త హోమాన్ని నిర్వహించి బసవేశ్వర చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ అడివయ్యస్వామి కోశాధికారి శివ ప్రసాద్ కార్యవర్గం అయ్యప్ప స్వామి శశిధర్ స్వామి బసవలింగం స్వామి నగేష్ స్వామి శంభు ప్రసాద్ ప్రవీణ్ స్వామి చంద్రశేఖర స్వామి చంద్రశేఖర్ శివకోటి శ్రీకాంత్ విజయ్ రమేష్ మడివాల స్వామి మరియు ఎడ్ల బజార్ సమాజం అధ్యక్షులు గందిగేరాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి..



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు... ప్రజావాణి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో ప్రజల నుంచి కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం148 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు అర్హత మేరకు సమస్యలు పరిష్కార దిశగా కృషి చేయాలని, పరిష్కారం కాని సమస్యలపై ప్రజలకు వివరిస్తూ ప్రజావాణి పై ప్రజలకు నమ్మకం ఏర్పరిచే విధంగా చూడాలన్నారు. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులు వివరాలను తెలియజేశారు. ధరణి- 50, రుణమాఫీ-09, 02%దీఎఎ-05, %ఇతర సమస్యలు-84 మొత్తం 148 దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు ఈ ప్రజావాణిలో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, డిపిఓ యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 27 న జరిగే ఎస్ఎఫ్ఐ విద్యార్థి మహా గర్జన ను జయప్రదం చేయండి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్**





వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు.... సోమవారం సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలలు గడిచిన రాష్ట్ర విద్య రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయట్లేదు. హాస్టల్ వసతులు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని వాటిని సొంత భవనాలుగా నిర్మించాలని మరియు పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జిలను 3 వేలకు పెంచాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని సుమారు 7వేల కోట్లకు పైగా విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్రంగా ఇబ్బంది పెడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, అధ్యాపకుల కొరతతో తెలంగాణ విద్యారంగం నేడు సంక్షోభంలో ఉంది. ప్రభుత్వాలు విద్యారంగానికి సరిపడాన్ని నిధులు ఇవ్వడం లేదు ,ప్రభుత్వ అండతోనే కార్పొరేట్ మాఫియా కోచింగ్ సెంటర్లు ,ఇంజనీరింగ్ కళాశాలలో డొనేషన్లు ర్యాంకులు ఆశ చూపి లక్షల రూపాయలు దండుకుంటున్నారు.ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో ఫీజులు విపరీతంగా పెంచారు, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో ప్రభుత్వ యూనివర్సిటీలలో కళాశాలలో పేద విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్య వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాలపైన మండిపడ్డారు అదేవిధంగా విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 27న జరిగే విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలని ప్రదేశం ఇందిరాపార్క్ హైదరాబాదులో జరుగుతుంది. వేలాదిగా విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విద్యార్థిలోకానికి పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకురాలు కార్తీక్ అజయ్ తదితరులు పాల్గొన్నారు




# నాపై అవినీతిపరుడిగా ముద్రవేసే కుట్ర

న్యూఢిల్లీ: తనను అవినీతిపరుడిగా నిరూపించేందుకు ప్రధాని మోడీ కుట్ర పన్నారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. తనపై గెలవాలంటే తన నిజాయితీపై దాడి చేయాలని మోడీ భావించారంటూ మండిపడ్డారు. ఆదివారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన 'జనతా కీ అదాలత్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'ప్రధాని మోడీ మాపై కుట్ర పన్నారు. నన్ను, (ఆప్ నేత) మనీశ్ సిసోడియాను అవినీతిపరులుగా నిరూపించేందుకు కుట్ర పన్నారు. మా ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నించారు' అని విమర్శించారు. పదేండ్లుగా నిజాయితీతో ఢిల్లీ ప్రభుత్వాన్ని నడిపానని కేజ్రీవాల్ తెలిపారు. 'సీఎం కుర్చీపై వ్యామోహం లేకపోవడం వల్లే రాజీనామా చేశా. డబ్బు సంపాదించడానికి కాదు, దేశ రాజకీయాలను మార్చేందుకే వచ్చా' అని అన్నారు. సీఎం పదవికి రాజీనామా చేసిన తాను మరికొద్ది రోజుల్లో సీఎం అధికార నివాసం నుంచి వెళ్లిపోతానని తెలిపారు. పదేండ్లపాటు సీఎంగా ఉండి కూడా ఢిల్లీలో తనకు సొంత ఇల్లు లేదన్నారు. మరోవైపు తనను అవినీతిపరుడని బీజేపీ అనడంతో బాధపడ్డానని కేజ్రీవాల్ ఆవేదన వ్యక్తం చేశారు. 'కేజ్రీవాల్ నిజాయితీ లేనివాడైతే ప్రజలకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ఇచ్చేవాడా? పిల్లల కోసం స్కూళ్లు కట్టించేవాడా? ఆస్పత్రుల్లో వైద్యం ఉచితంగా అందించేవాడా?' అని ప్రశ్నించారు. 22 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉందని, వారు ఏ రాష్ట్రంలోనైనా ఉచిత విద్యుత్తు లేదా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారా? అని నిలదీశారు. 'నేను దొంగనా? నన్ను జైలుకు పంపిన వ్యక్తులు దొంగలా?' అని ప్రశ్నించారు

# ఢిల్లీ సిఎం కుర్చీ ఎప్పటికీ కేజ్రీవాల్ దే



న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి కుర్చీ ఎప్పటికీ కేజ్రీవాల్ దేనని అతిషి అన్నారు. సోమవారం ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిషి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సిఎం గా కేజ్రీవాల్ కూర్చున్న కుర్చీని పక్కనపెట్టి మరో కుర్చీ వేసుకుని కూర్చున్నారు. తాను ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించానని రాముడు 14 ఏళ్లు వనవాసంలో ఉన్నప్పుడు భరతుడు రాజ్యం బాధ్యతలు చేపట్టాల్సి వచ్చినప్పుడు ఎలాంటి బాధ కలిగిందో ఈరోజు తనకు కూడా అంతే బాధగా ఉందన్నారు. ఎంతో కఠిన సమయంలో బాధ్యతలు స్వీకరిస్తున్నానని చెప్పారు. 14 ఏళ్ల పాటు భరతుడు కుర్చీపై రాముడి చెప్పులు పెట్టుకుని ఎలా పాలన కొనసాగించాడో.. అదే విధంగా, రాబోయే నాలుగు నెలల పాటు తాను ఢిల్లీ ప్రభుత్వాన్ని నడిపిస్తానన్నారు. అరవింద్ కేజ్రీవాల్‌పై తప్పుడు కేసులు పెట్టి, అరెస్టు చేసి ఆరు నెలలు జైల్లో ఉంచారని, ఢిల్లీ ప్రజలకు ఆయన నిజాయితీపై నమ్మకం ఉందని అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠం అరవింద్ కేజ్రీవాల్ కే చెందుతుందని, ప్రజలు మళ్లీ ఆయనను ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారు అని ఆశాభావం వ్యక్తం చేశారు.

# చైల్డ్ పోర్నోగ్రఫీ కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు



న్యూఢిల్లీ : చైల్డ్ పోర్నోగ్రఫీ చూడటం నేరం కాదని మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం సంచలన తీర్పునిచ్చింది. చైల్డ్ పోర్నోగ్రఫీని డౌన్‌లోడ్ చేయడం, చూడటం పోక్సో చట్టం కింద నేరం కాదంటూ మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలాతో కూడిన ధర్మాసనం కొట్టివేసింది. తీర్పు ఇవ్వడంలో హైకోర్టు ఘోర తప్పిదం చేసిందని సుప్రీంకోర్టు పేర్కొంది. తన ఫోన్‌లో చైల్డ్ పోర్నోగ్రఫీని డౌన్‌లోడ్ చేశాడని 28 ఏళ్ల యువకుడిపై అభియోగాలు మోపిన కేసులో మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఆ వ్యక్తిపై ఉన్న క్రిమినల్ ప్రొసీడింగ్‌లను కోర్టు రద్దు చేసింది.. ఈ రోజుల్లో పిల్లలు అశ్లీల చిత్రాలను చూడటం అనే తీవ్రమైన సమస్యతో పోరాడుతున్నారని.. వారిని శిక్షించే బదులు వారికి విద్యాబుద్ధులు నేర్పడానికి సమాజం పరిణతి చెందాలన్నారు.

# క్వాడ్ సదస్సులో చైనానే ప్రధాన ఎజెండా !

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సొంత పట్టణమైన విల్మింగ్టన్‌లో ఈ వారాంతంలో క్వాడ్ సదస్సు జరుగుతోంది. ఈ సదస్సు ఎజెండాలో చైనా సంబంధిత అంశాలే ప్రధానంగా వున్నాయని వైట్‌హౌస్ పేర్కొంది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో చైనాతో గల వ్యూహాత్మక పోటీ నేపథ్యంలో తన పట్టును మరింత బలోపేతం చేసుకునే లక్ష్యంతోనే క్వాడ్ సదస్సును నిర్వహిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. క్వాడ్ సభ్య దేశాలకు గల విభిన్నమైన వ్యూహాత్మక ప్రయోజనాలు, చైనాతో వారికి గల ఆర్థిక బంధాలు దృష్టిలో పెట్టుకుంటే విభజనలు తీసుకువచ్చి, ఘర్షణలు సృష్టించాలన్న అమెరికా ఎత్తుగడ నెరవేరడం కష్టం కావచ్చని వారు భావిస్తున్నారు. భద్రత విషయంలో చూసినట్లైతే ఆసియా పసిఫిక్ దేశాలు అమెరికా మీద మరింత ఆధారపడేలా చూసేందుకు క్వాడ్‌ను ఒక సాధనంగా ఉపయోగించుకోవాలని అమెరికా భావిస్తోంది. భారత్, ఆస్ట్రేలియా, జపాన్‌లకు వారి వారి అభిప్రాయాలు వున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికాతో వ్యూహాత్మక విలీనానికి సంబంధించి అంశాలు వున్నట్లే చైనాతో ఆర్థిక విలీనాంశాలు కూడా క్వాడ్ సభ్య దేశాలకు వున్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో క్వాడ్ ద్వారా ఆసియా %-% పసిఫిక్ ప్రాంతంలో చీలికలు, ఘర్షణలు తీసుకు రావాలన్న అమెరికా ప్రయత్నాలు బెడిసికొట్టే అవకాశాలు లేకపోలేదని చైనా విదేశీ సంబంధాల యూనివర్శిటీ ప్రొఫెసర్ లీ హైడాంగ్ వ్యాఖ్యానించారు.

## ఇండియా- ఇజ్రాయిల్ బిజినెస్ సమ్మిట్ రద్దు చేయండి

బెంగళూరు : బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సి)లో నిర్వహించతలపెట్టిన 'ఇండియా %-% ఇజ్రాయిల్ బిజినెస్ సమ్మిట్'పై దేశ, విదేశాల్లోని పలు యూనివర్సిటీల అధ్యాపకులు, విద్యార్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. ఈ సమ్మిట్‌ను రద్దు చేయాలంటూ భారత్, విదేశాలలో పలు యూనివర్సిటీల నుంచి 1300 మందికి పైగా ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు ఐఐఎస్‌సికి వారు లేఖ రాశారు. అందులో వారు తమ ఆందోళనలను వెలిబుచ్చారు. 'ఇండియా-ఇజ్రాయెల్ బిజినెస్ సమ్మిట్' సోమవారం ఐఐఎస్‌సిలో జరగాల్సి ఉన్నది. ఈ సమ్మిట్‌ను థింక్ ఇండియా సంస్థ, ది ఇండియన్ చాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్, ది మైసూర్ లాన్సెర్స్ హెరిటేజ్ ఫౌండేషన్ నిర్వహించతలపెట్టాయి. ఈ కార్యక్రమాన్ని అనుమతించటం ద్వారా పాలస్తీనాలో ఇజ్రాయిల్ మారణ హోమాన్ని, పొరుగుదేశాలపై ఆ దేశ దూకుడు చర్యలకు నేరుగా మద్దతుచ్చినట్టవుతుందని విద్యార్థులు, అధ్యాపకులు తమ లేఖలో పేర్కొన్నారు. గాజాలో ఇజ్రాయిల్ యుద్ధంలో విధ్వంసాన్ని వారు ఐఐఎస్‌సి డైరెక్టర్ గోవిందన్ రంగరాజన్‌కు రాసిన లేఖలో ఎత్తి చూపారు. ఇన్‌స్టిట్యూట్ ఈ కార్యక్రమాన్ని స్పాన్సర్ చేస్తూ నిర్వహించటంపై వారు తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు. గాజాలోని ప్రతి యూనివర్సిటీనీ ఇజ్రాయిల్ ధ్వంసం చేసిందని పేర్కొన్నారు. ఆరోగ్య సౌకర్యాలను కూడా విధ్వంసం చేసిందని వివరించారు. గాజాలో 96 శాతం మంది ఆహార అభద్రతలో ఉన్నట్టు ప్రపంచ ఆహార సంస్థ అంచనా వేసిందని పేర్కొన్నారు. లెబనాన్‌లోనూ ఇజ్రాయిల్ ఉగ్రదాడులను చేసిందని ప్రస్తావించారు.

## ఐబిఆర్‌డి నుంచి ఫండ్ కోసం భారత్-అమెరికా

వాషింగ్టన్ : స్వచ్ఛమైన ఇంధన సరఫరా చైన్‌ల నిర్మాణానికి కావాల్సిన నిధుల కోసం భారత్-యుఎస్ ప్రయత్నిస్తున్నాయి. ఇందుకు ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్ (ఐబిఆర్‌డి) నుంచి ఒక బిలియన్ యూఎస్ డాలర్లు (దాదాపు రూ.8348 కోట్లకు పైగా) పొందటానికి ఈ రెండు దేశాలు పని చేస్తున్నాయి. దీనితో స్వచ్ఛమైన ఇంధన భాగాల తయారీ, సురక్షిత ప్రపంచ స్వచ్ఛ ఇంధన సప్లరు చైన్ నిర్మాణాన్ని విస్తరించే విషయంలో రెండు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని నెలకొల్పేందుకు ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయి. క్వాడ్ సమ్మిట్ సందర్భంగా భారత ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ లు ద్వైపాక్షిక చర్చలు జరిపిన తర్వాత శ్వేతసౌధం ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ ఫండింగ్ భారత ఉత్పాదక సామర్థ్యాన్ని విస్తరించటానికి, సౌర, పవన, బ్యాటరీ, ఎనర్జీ గ్రిడ్ సిస్టమ్స్, అధిక సామర్థ్య ఎయిర్ కండీషనర్‌లకు కీలక సాంకేతిక కాంపోనెంట్‌లను సమకూర్చటంలో సమ్మతికి, సీలింగ్ ఫ్యాన్ సప్లరు చైన్‌లకు ఆర్థిక సాయం చేయగలదని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇరు దేశాల నాయకుల మధ్య ఈ చర్చలు విల్మింగ్టన్‌లోని యూఎస్ అధ్యక్షుడు బిడెన్ ఇంటి వద్ద జరిగాయి. భారత్-యూఎస్ మధ్య సంబంధాల పెరుగుదల, ప్రాంతీయ, ప్రపంచ సమస్యలు వీరి మధ్య చర్చకు వచ్చినట్టు శ్వేతసౌధం తెలిపింది. సౌరశక్తి, బ్యాటరీ స్టోరేజీ సామర్థ్యాలపై దృష్టిసారించే విషయంలో ఆఫ్రికాతో త్రైపాక్షిక భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయటానికి రెండు దేశాలూ యోచిస్తున్నాయని వివరించింది.



# శ్రీలంక అధ్యక్షుడిగా అనుర దిసనాయకే ప్రమాణం..

శ్రీలంక ప్రెసిడెంట్ ఎన్నికల్లో విజయం సాధించిన అనుర దిసనాయకే సోమవారం అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ దేశ రాజధాని కొలంబోలోని రాష్ట్రపతి సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీలంక చీఫ్ జస్టిస్ జయంత జయసూర్య ఆయనతో ప్రమాణం చేయించారు. దీంతో శ్రీలంక 9వ అధ్యక్షుడిగా దిసనాయకే బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పీపీ)కి చెందిన దిసనాయకే తన సమీప ప్రత్యర్థి సమగి జన బలవేగయ (ఎస్‌జేబీ)కి అభ్యర్థి సాజిత్ ప్రేమదాసపై గెలుపొందారు. దిసనాయకే ప్రమాణ స్వీకారానికి ముందు శ్రీలంక ప్రధాన మంత్రి దినేష్ గుణవర్దన తన పదవికి రాజీనామా చేయడం గమనార్హం. 1968 నవంబర్ 24న శ్రీలంకలోని ఉత్తర మధ్య ప్రావిన్స్ అనురాధపుర జిల్లాలోని తంబుతేగామా గ్రామంలో జన్మించిన దిసనాయకే.. కొలంబోలోని కెలానియా విశ్వవిద్యాలయం నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1987లో జనతా విముక్తి పెరమున(జేవీపీ)లో చేరి రాజకీయాల్లో అడుగుపెట్టారు. అంతకుముందు విద్యార్థి సంఘాల్లోనూ క్రియాశీలకంగా పని చేశారు. ఈ నేపథ్యంలోనే పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పని చేసిన ఆయన రెండు సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2014లో పార్టీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టారు. 2019 ఎన్నికల్లో ఎన్‌పీపీ తరపున అధ్యక్ష రేసులో నిలిచారు. అప్పుడు కేవలం 3శాతం ఓట్లు మాత్రమే సాధించారు. తాజాగా 2024లోనూ అధ్యక్షుడిగా పోటీ చేసి విజయం సాధించారు. అయితే 2019లో జేవీపీ పేరు ఎన్‌పీపీగా మార్చారు.

# గూగుల్ టు ఎన్విడియా.. 15 మంది సీఈవోలతో ప్రధాని భేటీ



అమెరికా పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోడీ దిగ్గజ టెక్ కంపెనీల సీఈవోలతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. న్యూయార్క్ లోని ఓ హెటల్ లో మాసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, అడోబ్ సీఈవో శంతను నారాయణ్, ఎన్విడియా సీఈవో జెన్‌సెన్ హాంగ్ సహా 15 కంపెనీల సీఈవోలు ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోను మోడీ సోషల్ మీడియాలో 'ఎక్స్' లో పోస్టు చేశారు. సీఈవోలతో ఫలప్రదమైన చర్చలు జరిగాయని, టెక్నాలజీ, ఇన్నోవేషన్ తదితర అంశాల గురించి చర్చించామని తెలిపారు. సాంకేతికత, ఆవిష్కరణలు సహా పలు అంశాలపై చర్చలు జరిపామన్నారు. ఈ రంగాల్లో భారత్ సాధించిన ప్రగతి గురించి మాట్లాడమన్నారు. భారత్ పట్ల అపారమైన ఆశావాదాన్ని చూసినందుకు సంతోషిస్తున్నానని మోడీ అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్నాలజీ, సెమీకండక్టర్ టెక్నాలజీలతో సహా అత్యాధునిక రంగాలపై రౌండ్ టేబుల్ దృష్టి సారించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. మూడు రోజుల అమెరికా పర్యటనకు వెళ్లిన మోడీ క్వాడ్ దేశాల సదస్సులో పాల్గొన్నారు. ఆ తర్వాత న్యూయార్క్‌లో జరిగిన ప్రవాస భారతీయుల సదస్సులో ఆయన మాట్లాడారు. ఇక, ఈనెల 23న న్యూయార్క్‌లోని యూఎన్ జనరల్ అసెంబ్లీలో 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్'నుద్దేశించి ప్రసంగించనున్నారు. అంతేకాకుండా పాలస్తీనా అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్‌తో ప్రధాని మోడీ సమావేశమయ్యారు. ఈసందర్భంగా గాజాలో జరుగుతున్న పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. ఈ ప్రాంతంలో శాంతి, సుస్థిరతను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు భారత్ ఎల్లప్పుడూ మద్దతు అందిస్తుందని తెలిపారు. అంతకుముందు నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, కువైట్ యువరాజు షేక్ సబాహ్ ఖలేద్ అల్ అహ్మద్ అల్ ముబారక్ అల్ సబాతోనూ మోడీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

# ఫ్రాన్స్‌లో కొత్త ప్రభుత్వంపై భారీ నిరసన




అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ మితవాద ప్రభుత్వాన్ని నియమించడంపై శనివారంనాడు ఫ్రాన్స్ అంతటా పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి. జూలైలో జరిగిన పార్లమెంటరీ ఎన్నికల ఫలితాలను వారు విస్మరించారని ఆరోపిస్తూ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, అతని కొత్త సంప్రదాయవాద ప్రధాన మంత్రి మిచెల్ బార్నియర్ లను ఖండిస్తూ పారిస్‌లో వేలాది మంది కదం తొక్కారు. లెఫ్ట్-వింగ్ న్యూ పాపులర్ ఫ్రంట్ (ఎన్ ఎఫ్ పి) కూటమి, మాక్రాన్ పునరుజ్జీవనోద్యమ పార్టీ నేతృత్వంలోని కేంద్రం, మితవాద జాతీయ ర్యాలీ - మూడు సమానమైన కూటములతో ఏర్పడిన హంగ్ పార్లమెంటు ఫ్రాన్స్‌ను ప్రతిష్టంభనకు గురిచేసింది. ఏ పార్టీకి మెజారిటీ రానప్పటికీ, ఎన్ ఎఫ్ పి సంకీర్ణం అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంది. ఈ కారణం చేతనే ఎన్ ఎఫ్ పి ప్రధానమంత్రి పదవిని ఆశించింది. అయినప్పటికీ, మాక్రాన్ ఎన్ ఎఫ్ పి నుంచి ఎంపికైన లూసీ కాస్టెట్స్‌ను ప్రధానమంత్రిగా నియమించడానికి నిరాకరించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశాడు. ఈ నెల ప్రారంభంలో, మాక్రాన్ సెంటర్-రైట్ రిపబ్లికన్ పార్టీ నుంచి బార్నియర్‌ను ప్రధానమంత్రి పోస్ట్ కోసం నామినేట్ చేశాడు. బార్నియర్ వేగంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో విఫలమయ్యాడు. అంతిమంగా అతను శనివారం కొత్త క్యాబినెట్‌ను ప్రకటించినప్పుడు, న్యాయ మంత్రిగా ఒక వామపక్ష రాజకీయ నాయకుడు డిడియర్ మిగౌడ్ మాత్రమే ఉన్నాడు. మిగిలిన వారిలో ఎక్కువగా మధ్యవాదులు, మితవాదులు ఉన్నారు. శనివారం వీధుల్లో కనిపించిన అనేక ప్లకార్డుల ప్రకారం వామపక్ష కూటమి ఎన్నికల విజయాన్ని అపహాస్యం చేసి మొత్తం ప్రజాస్వామ్యాన్ని "అగౌరవ పరిచిన" చర్యగా నిరసనకారులు భావించారు. "ఈడియట్స్ పాలన", "మాక్రాన్‌ను అభిశంసించండి" అంటూ నినదిస్తూ అధ్యక్షుడి రాజీనామాకు పిలుపునిచ్చారు. బార్నియర్ నియామకంతో "తిరుగుబాటు" చేయడం ద్వారా ఫ్రెంచ్ అధ్యక్షుడు "చక్రవర్తి" కావడానికి ప్రయత్నిస్తున్నాడని ఆరోపిస్తూ కొందరు మాక్రాన్ ముసుగులు ధరించారు."మేము ఎప్పటికీ లొంగబోమని, రిపబ్లిక్ అధ్యక్షుడి ప్రజాస్వామ్య వ్యతిరేక అధికారాన్ని ఎప్పటికీ అంగీకరించ బోమని పునరుద్ఘాటించడానికి మేము ఇక్కడ ఉన్నాము'' అని ఒక ప్రదర్శనకారుడు పేర్కొన్నాడు. "మాక్రాన్ అధికారంలో చట్టబద్ధత లేదు%ౌ% ఫ్రెంచ్ ప్రజలు ఓటు వేశారు. ఎన్ ఎఫ్ పి ఆధిక్యంలో ఉందని స్పష్టమైనప్పటికీ మాక్రాన్ తక్కువ ఓట్లు పొందిన కూటమికి చెందిన వ్యక్తిని ప్రధాన మంత్రిగా నియమించాడు'' అని మరొక నిరసనకారుడు వివరించాడు. శనివారంనాడు పారిస్‌లో జరిగిన అతిపెద్ద ప్రదర్శనలో 40,000 మంది వరకు పాల్గొన్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. లియోన్, నాంటెస్, మార్సెయిల్, బోర్డియక్స్, అంగోలేమ్, స్ట్రాస్‌బర్గ్‌ల్లో కూడా నిరసనలు జరిగాయి. ప్రజల్లో చెలరేగిన అసంతృప్తితో పాటు, ఫ్రాన్స్ కొత్త ప్రభుత్వం పన్ను విధానాన్ని క్రమబద్ధీకరించడం నుంచి బడ్జెట్ సంక్షోభాన్ని పరిష్కరించడం వరకు అనేక సమస్యలను ఎదుర్కొంటుంది. మూడు కూటములుగా విడిపోయిన పార్లమెంటు ద్వారా చట్టాలను అమలు చేయడం పెద్ద సవాలుగా మారనుందని చాలా మంది నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# షేర్ మార్కెట్‌లో ట్రేడింగ్‌లో ఉన్న స్టాక్స్

హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ తన ఈక్విటీ షేర్లను జాబితా చేయనుంది. ఇందులో రూ. 2,500 కోట్ల వరకు ఆఫర్ ఫర్ సేల్స్ ఉన్నాయి.జూన్ త్రైమాసికంలో హెచ్‌డీబీఎఫ్ఎస్ నికర లాభం 2.6 శాతం వృద్ధితో రూ.580 కోట్లకు చేరుకోగా, రుణ పుస్తకం 30 శాతం పెరిగి రూ. 95,600 కోట్లకు చేరింది. వొడాఫోన్ ఐడియా.. ఏజీఆర్ బకాయిలపై సుప్రీంకోర్టు తీర్పుతో కంపెనీ ఆర్థిక ఒత్తిళ్లను ఎదుర్కొంటోంది. తాజా పరిణామాలపై చర్చించేందుకు ఇన్వెస్టర్ల సమావేశం జరగనుంది. వొడాఫోన్ ఐడియా తన 4జీ, రాబోయే 5జీ నెట్వర్క్ ను విస్తరించేందుకు నోకియా, ఎరిక్సన్, శామ్‌సంగ్ తో మూడేళ్లకు గానూ, 3.6 బిలియన్ డాలర్ల ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీంతో దీని షేర్లు 10శాతం మేర పెరిగాయి. ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్..గోల్డ్ లోన్ పోర్ట్ పోలియో.. క్షీణించడంతో కేర్ రేటింగ్స్ ఐఐఎఫ్ఎల్ దీర్ఘకాలిక సాధనాలను తగ్గించింది. ఇటీవల ఆర్బీఐ ఆంక్షలను ఎత్తేసినప్పటికీ. కంపెనీ తన మార్కెట్ వాటా తిరిగి పొందే సామర్థ్యం కీలకంగా ఉంది.టాటా స్టీల్..డిశాలోని కళింగనగర్ ప్లాంట్ లో టాటా స్టీల్ కొత్త బ్లాస్ట్ ఫర్నేస్ ను ప్రారంభించింది, దీని సామర్థ్యాన్ని 3 మిలియన్ టన్నుల నుంచి 8 మిలియన్ టన్నులకు పెంచింది. పెల్లెట్ ప్లాంట్, కోక్ ప్లాంట్ వంటి సౌకర్యాలతో ఒడిశాలోని ప్లాంట్ సామర్థ్యం 14.6 మిలియన్ టన్నులుగా ఉంది.మ్యాన్కైండ్ ఫార్మా..భారత్ సీరమ్స్, వ్యాక్సిన్ల కొనుగోలుకు నాన్ కన్వర్టబుల్ డిబెంచర్లు, వాణిజ్య పత్రాల ద్వారా రూ. 10,000 కోట్ల వరకు సమీకరించనుంది.రిలయన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్..ప్రమోటర్ల నుంచి రూ. 1,100 కోట్లు, ముంబైకి చెందిన ఇన్వెస్టర్ల నుంచి రూ. 1,910 కోట్లు సహా నిధుల సమీకరణ ప్రయత్నాన్ని కంపెనీ ప్రకటించింది. ప్రిఫరెన్షియల్ కేటాయింపులు, క్వాలిఫైడ్ ఇన్ స్టిట్యూషనల్ ప్లేస్ మెంట్స్ (క్యూఐపీ) ద్వారా రూ. 6,000 కోట్లకు పైగానే సమీకరించుకోవాలని రిలయన్స్ ఇన్ ఫ్రా యోచిస్తోంది. భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ 1ఐ800 మెగావాట్ల సిపాట్ సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్రాజెక్టుకు ఈపీసీ ప్యాకేజీ కోసం ఎన్టీపీసీ నుంచి బీహెచ్ఈఎల్ రూ. 6,100 కోట్ల విలువైన ఆర్డర్ పొందింది.



అదానీ టోటల్ గ్యాస్..అదానీ గ్రూప్, ఫ్రాన్స్ కు చెందిన టోటల్ ఎనర్జీస్ మధ్య సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ జాయింట్ వెంచర్ గ్లోబల్ రుణదాతల నుంచి 375 మిలియన్ డాలర్ల ఫైనాన్సింగ్ ప్యాకేజీని పొందింది. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ లో ఇది అతిపెద్ద గ్లోబల్ ఫండింగ్ ఇనిషియేటివ్. స్పైస్ జెట్.. అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులకు 48.7 కోట్ల ఈక్విటీ షేర్లను ఒక్కో షేరుకు రూ. 61.60 చొప్పున జారీ చేసేందుకు ఎయిర్ లైన్స్ బోర్డు ఆమోదం తెలిపింది.




# ఐసీఐసీఐ సెక్యూరిటీ.. రూ.2,200 కోట్ల ఫైనాన్సింగ్ ఒప్పందం..

లీడ్ బ్యాంకు(ఐసీఐసీఐ బ్యాంక్) చేసిన వర్కింగ్ క్యాపిటల్ అసెస్‌మెంట్ ప్రకారం ఈ పరిమితిని రూ.2,400 కోట్లకు పెంచే అవకాశం ఉందని ఐనాక్స్ విండ్ లిమిటెడ్ (ఐడబ్ల్యుఎల్) ఒక ప్రకటనలో తెలిపింది.2,200 కోట్ల పరిమితుల కోసం ఐసీఐసీఐ బ్యాంక్ నేతృత్వంలోని బ్యాంకుల సమూహంతో కన్సార్టియం ఒప్పందం కుదుర్చుకుంది. పరిమితులు ఎక్కువగా నిధులేతర (బ్యాంక్ గ్యారెంటీలు మరియు లెటర్ ఆఫ్ క్రెడిట్స్) ఆధారంగా ఉంటాయి, ప్రకటన పేర్కొంది. ఐడబ్ల్యూఎల్ బ్యాలెన్స్ షీట్ ఆర్థిక బలం, గుజరాల్ ఫోరోకెమికల్స లిమిటెడ్ నుంచి ఎటువంటి కార్పొరేట్ హామీ లేదా మద్దతు అవసరం లేకుండానే పరిమితులు మంజూరయ్యాయి.

దీంతో జీఎఫ్ఎల్ ద్వారా ఐడబ్ల్యూఎల్‌కి అందించిన ముందస్తు కారొపరేట్ గ్యారెంటీ లేదా ఇతర మద్దతు ఉప సంహరించుకునే అవకాశం ఉంది. కన్సార్టియం ఐనాక్ విండ్ లిమిటెడ్ ఆర్థిక బలంపై బ్యాంకింగ్ కమ్యూనిటీకి ఉన్న విశ్వాసాన్ని పెంచుతుంది. కంపెనీ బలమైన కార్యాచరణ పనితీరు, దృఢమైన దృక్పథంతో మద్దతు ఇస్తుంది. ఇదిలా ఉంటే.. ఐనాక్స్ విండ్ లిమిటెడ్ 2009లో స్థాపించబడింది. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న స్మాల్ క్యాప్ సంస్థ. కీలకమైన ఉత్పత్తులు/ఆదాయ విభాగాలలో విండ్ టర్బైన్ జనరేటర్, సేవల విక్రయిస్తుంది. 2023 ఆర్థిక సంవత్సరంలో ఇతర నిర్వహణ ఆదాయాలు కూడా కలిగి ఉంది. 2024, జూన్ 30 నాటికి ఏకీకృత ఆదాయం రూ.650.52 కోట్లుగా ప్రకటించింది. గత త్రైమాసికపు మొత్తం ఆదాయం రూ. 563.07 కోట్ల నుంచి 15.53 % పైన, గత సంవత్సరము అదే త్రైమాసికములో మొత్తం ఆదాయం రూ.84.66 % పెరిగింది. . ఇటీవలి త్రైమాసికములో పన్ను తరువాత నికర లాభాన్ని రూ.50.38 కోట్లు. ఇక 2024 జూన్ నాటికి కంపెనీ ప్రమోటర్లు 48.27 శాతం వాటా కలిగి ఉండగా, ఎఫ్ఐఐలు 13.37 శాతం డీఐఐలు 9.75 శాతం కలిగి ఉన్నారు.

# పెట్రోల్ కారు కంటే సీఎన్‌జీ కారుతో ఎంతో లాభం

ఈమధ్య కారు కొనడానికి చాలా మందికి ముందుకు వస్తున్నారు. ఎందుకంటే బైక్ లు ఏవీ లక్ష రూపాయలకు తక్కువ ఉండడం లేదు. అంతేకాకుండా బైక్ ఉంటే ఇద్దరు మాత్రమే జర్నీ చేయొచ్చు.అదే కారు ఉండడం వల్ల సొంత అవసరాలతో పాటు ఫ్యామిలీ ట్రిప్ కూడా వెళ్లొచ్చు. అందుకే చాలా మంది సొంతంగా కారు ఉండాలని కోరుకుంటున్నారు. అయితే బైక్ ఇచ్చినంత మైలేజ్ కారు ఇవ్వదు. బైక్ తో సమానంగా కారు మైలేజ్ ఇచ్చే అవకాశం ఉంది. అందుకోసం చిన్న పని చేయాలి. అదేంటంటే?కారు కొనే ముందు దాని గురించి పూర్తి గా తెలుసుకోవాలి. ఎవరైనా దీనిని తీసుకునే




ముందు మైలేజ్ గురించి ఎక్కువగా ఆరా తీస్తారు. కొందరు ఎక్కువగా ట్రావెల్ చేసేవారికి మైలేజ్ ఇంపార్టెంట్.

దీంతో మైలేజ్ ఎక్కవ ఉన్న కార్ల గురించి అడుగుతారు. అయితే ఫ్యూయెల్ కంటే సీఎన్ జీని అమర్చుకోవడం వల్ల ఎక్కువ మైలేజ్ ను పొందవచ్చు. అంతేకాకుండా చాలా వరకు డబ్బులు కూడా ఆదా అవుతాయి. ఫ్యూయెల్ కు వెచ్చించే మొత్తంలో సగం చెల్లిస్తే గమ్యాన్ని చేరవచ్చు. అదెలాగంటే? ఒక కారు మైలేజ్ 15 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందనుకుందా. లీటర్ పెట్రోల్ ధర రూ. 109.00 గా ఉంది. ఒక రోజులో 30 కిలోమీటర్లు ప్రయాణించాలంటే రూ.218.00 అవుతుంది. రోజుకు రూ.218 వెచ్చించినా.. నెలకు రూ.6,540 అవుతుంది. అంటే పెట్రోల్ తో కారులో డ్రైవ్ చేయడం వల్ల రూ.6,540 చెల్లిస్తున్నారు. ఇదే సీఎన్ జీ విషయానికొస్తాం.. ఒక కిలో సీఎన్ జీ ధర రూ.75 గా ఉంది. ఒక కిలో సీఎన్ జీ పై 25 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందనుకుందా. ప్రతిరోజూ 30 కిలోమీటర్లు ప్రయాణించడానికి రూ.90 అవుతుంది. ఇలా ప్రతి నెలకు రూ.2700 అవుతుంది. అంటే పెట్రోల్ కంటే సీఎన్ జీ కారును ఉపయోగించడం వల్ల రూ.3,840 వరకు ఆదా చేస్తున్నారు. దీనిని బట్టి చూస్తే పెట్రోల్ కంటే సీఎన్ జీ వల్ల ఎంతో లాభం అని తెలుస్తోంది.

# ఏటీఎం కార్డుపై రూ.10 లక్షల ఉచిత బీమా ఉంటుందని మీకు తెలుసా?

నేటి కాలంలో ఏటీఎం కార్డును ఉపయోగించని వారు చాలా తక్కువ మంది ఉంటారు. డిజిటల్ యుగం వచ్చిన తర్వాత ఏటీఎం వాడకం చాలా తగ్గిపోయింది. ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, రూపే కార్డ్ కారణంగా ప్రతి ఒక్కరి రోజువారీ జీవితంలో ఏటీఎం ఒక ముఖ్యమైన భాగంగా మారింది.నగదుపై ఆధారపడటాన్ని తగ్గించడమే కాకుండా లావాదేవీలు కూడా సులువుగా మారాయి. ఏదైనా కొనాలంటే ఏటీఎం ద్వారా సులువుగా చేసుకోవచ్చు. ఏటీఎం అనేక సౌకర్యాలను కూడా అందిస్తుందని మీకు తెలుసా? కానీ సమాచారం లేకపోవడంతో ప్రజలు దాని ప్రయోజనాలను పొందలేకపోతున్నారు. అదేవిధంగా ప్రీమియం చెల్లించకుండానే ఏటీఎం ద్వారా బీమా కూడా లభిస్తుంది. బ్యాంకు ద్వారా ఏటీఎం కార్డు జారీ అయిన వెంటనే అదేవిధంగా, కార్డుదారులకు ప్రమాద బీమా, అకాల మరణ బీమా లభిస్తుంది. దేశంలో చాలా మందికి దీని గురించి తెలియదు.



వారు డెబిట్ (ఏటీఎం) కార్డ్‌పై జీవిత బీమా రక్షణను కూడా పొందుతారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ప్రకారం, పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ (డెత్) నాన్ ఎయిర్ ఇన్సూరెన్స్ డెబిట్ కార్డ్ హెూల్డర్‌కు అకాల మరణానికి బీమా అందిస్తోంది. మీరు ఏదైనా బ్యాంకు ఏటీఎం కార్డును 45 రోజుల కంటే ఎక్కువ ఉపయోగించినట్లయితే, మీరు ఉచిత బీమా సౌకర్యాన్ని పొందవచ్చు. ఇందులో ప్రమాద బీమా, జీవిత బీమా రెండూ ఉంటాయి. ఇప్పుడు మీరు ఈ రెండు పరిస్థితుల్లోనూ బీమాను క్లెయిమ్ చేయగలుగుతారు. కార్డు కేటగిరీని బట్టి మొత్తం నిర్ణయిస్తారు. ఎస్‌బీఐ తన గోల్డ్ ఏటీఎం కార్డ్ హెూల్డర్‌లకు 4 లక్షలు (ఎయిర్ ఆన్ డెత్), 2 లక్షలు (నాన్-ఎయిర్) కవర్ ఇస్తుంది. అయితే, ఇది ప్రీమియం కార్డ్ హెూల్డర్‌లకు 10 లక్షలు, ఇతరులకు 5 లక్షల వరకు కవరేజీ అందిస్తుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఐసిఐసిఐ, కోటక్ మహీంద్రా బ్యాంక్‌తో సహా అన్ని బ్యాంకులు తమ డెబిట్ కార్డ్‌లపై వివిధ మొత్తాలను కవర్ చేస్తాయి. కొన్ని డెబిట్ కార్డులు రూ. 3 కోట్ల వరకు ఉచిత ప్రమాద బీమా కవరేజీని అందిస్తాయి. ఈ బీమా కవరేజీ ఉచితంగా అందిస్తుంది. ఇందులో బ్యాంకు ఎలాంటి అదనపు పత్రాలు అడగదు.

# అత్యధికంగా అమ్ముడుపోతున్న బైక్



ఆటోమొబైల్ రంగంలో టూవీలర్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. చిన్న చిన్న అవసరాలతో పాటు సామాన్యుల నుంచి మిడిల్ క్లాస్ పీపుల్స్ వరకు స్కూటర్ లేదా బైక్ లు కచ్చితంగా కలిగి ఉంటారు.దీంతో టూవీలర్ అమ్మకాలు విపరీతంగా ఉంటాయి. అయితే వినియోగదారులకు అనుగుణంగా చాలా కంపెనీలు ఎన్నో వెహికల్స్ ను మార్కెట్లోకి తీసుకొచ్చాయి. కానీ హీరో, హెూండా కంపెనీలు మాత్రం వీటి సేల్స్ లో ఎప్పటికీ ముందు ఉంటాయి. గతంలో ఈ రెండు కంపెనీలు ఒక్కటిగా ఉన్న సమయంలో వీటి నుంచి రిలీజ్ అయిన బండ్లు చాలా వరకు అమ్ముడుపోయాయి. ఇప్పుడు వేర్వేగా మార్కెట్లోకి తీసుకొస్తున్నా డిమాండ్ తగ్గడం లేదు. తాజాగ ఆగస్టుకు సంబంధించిన సేల్స్ రిపోర్టును బయటపెట్టారు. ఈ సందర్భం ఏ వెహికల్ ఎన్నో స్థానంలో ఉందో తెలుసుకుందాం.. హీరో హెూండా నుంచి స్పెండర్ బైక్ అంటే కొందరు తెగ లైక్ చూస్తారు. పాత వెహికల్స్ ను కొందరు ఇప్పటికీ జాగ్రత్తగా చూసుకుంటూ డ్రైవ్ చేస్తున్నారు. అయితే హీరో గా ప్రత్యేకంగా మారిన తరువాత కంపెనీ నుంచి స్పెండర్ బైక్ ను రిలీజ్ చేసింది. లేటేస్ట్ టెక్నాలజీతో అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ బైక్ ను వినియోగదారులు ఆదరించారు. దీంతో దీని సేల్స్ ఆటోమేటిక్ గా పెరిగాయి. గత ఆగస్టు నెలలో దీని అమ్మకాలు 3,02,234 యూనిట్లు ఉన్నాయి. ఇదే నెల గత సంవత్సరం 2,89,930గా నమోదైంది.గత ఏడాదితో పోలిస్తే ఇది 4.49 శాతం వృద్ధి సాధించింది. హీరో స్ప్లెండర్ తరువాత హెూండా యాక్టివా రెండో స్థానాన్ని ఆక్రమించింది. హెూండా యాక్టివా అన్ని వర్గాల వారికి అనుగుణంగా ఉంటుంది.

# నెట్‌వర్క్ విస్తరణకు రూ.30,000 కోట్లు

రుణ ఊబిలో చిక్కుకుని ఇబ్బంది పడుతున్న టెలికాం నెట్‌వర్క్ సంస్థ వొడాఫోన్ ఐడియా, 4జీ-5జీ నెట్‌వర్క్ పరికరాల కోసం నోకియా, ఎరిక్సన్, శామ్‌సంగ్ కంపెనీలకు రూ.30,000 కోట్ల విలువైన కాంట్రాక్టులు ఇచ్చినట్లు ఆదివారం ప్రకటించింది.ఆయా పరికరాలను వచ్చే త్రైమాసికంతో ప్రారంభించి, మూడేళ్లలో ఆయా కంపెనీలు సరఫరా చేయాల్సి ఉంటుంది. ఈ ఏడాదిలో దేశీయ టెలికాం సంస్థలు ఇచ్చిన కాంట్రాక్టుల్లో ఇదే అతిపెద్దది కావడం గమనార్హం. మూడేళ్లలో నెటవర్క్ బలోపేతానికి రూ.55,000 కోట్లు పెట్టుబడి పెడతామన్న సంస్థ ప్రణాళికలో భాగంగానే, తాజా కాంట్రాక్టును వొడాఫోన్ ఐడియా జారీ చేసినట్లు చెబుతున్నారు. ఇందువల్ల 4జీ కవరేజీని 103 కోట్ల మంది నుంచి 120 కోట్ల మందికి విస్తరించేందుకు, కీలక విపణుల్లో 5జీ సేవలు ప్రారంభించేందుకు వొడాఫోన్ ఐడియాకు ఉపకరిస్తుందని చెబుతున్నారు. 'మా సంస్థ ప్రారంభం నుంచి నోకియా, ఎరిక్సన్‌తో కలిసి సాగుతున్నాం. శామ్‌సంగ్‌తో కొత్తగా ఒప్పందం చేసుకున్నాం. 5జీ సేవల ప్రారంభానికి మ భాగస్వాములందరితో కలిసి పనిచేస్తాం' అని వొడాఫోన్ ఐడియా సీఈఓ అక్షయ మూంద్రా తెలిపారు. వొడాఫోన్ ఇండియా, ఐడియా




సెల్యులార్ సంస్థల విలీనంతో 2018 ఆగస్టులో వొడాఫోన్ ఐడియా సంస్థ ఏర్పాటైంది. అప్పట్లో విలీన సంస్థకు 40.8 కోట్ల కనెక్షన్లున్నాయి. క్రమంగా తగ్గుతూ, ప్రస్తుతం కనెక్షన్ల సంఖ్య 21.5 కోట్లకు పరిమితమైంది. ఇటీవల కొంత వాటా విక్రయం ద్వారా సంస్థ రూ.24,000 కోట్లు సమీకరించింది. దీర్ఘకాల మూలధన పెట్టుబడి కోసం మరో రూ.25,000 కోట్లు సమీకరించేందుకు ప్రస్తుత-కొత్త రుణదాతలతో సంప్రదింపులు సాగిస్తోంది. నిధులేతర రూపేణ మరో రూ10,000 కోట్లు సమీకరించాలనుకుంటోంది.

# చర్మాన్ని యవ్వనంగా మార్చే బొటాక్స్

చర్మం అందంగా, యవ్వనంగా కనిపించాలని ప్రతి అమ్మాయి కోరుకుంటుంది. పురుష పుంగవులు ఈ విషయంలో తక్కువేమీ కాదు. అందంగా కనిపించడం కోసం ఇప్పుడు చాలా రకాల బ్యూటీ ట్రీట్‌మెంట్‌లు అందుబాటులోకి వచ్చాయి.



చర్మ వైద్యుల పర్యవేక్షణలో జరిగే ఈ బ్యూటీ చికిత్సలలో బొటాక్స్ ట్రీట్‌మెంట్ కూడా ఒకటి. బొటాక్స్ ట్రీట్‌మెంట్ వల్ల చర్మం యవ్వనంగా కనిపిస్తుంది. ఇంతకీ బొటాక్స్ అంటే ఏమిటి..? ఇది చర్మాన్ని యవ్వనంగా ఎలా మారుస్తుంది..? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

చర్మంలో ముడతలను, గీతలను తగ్గించడానికి ఉద్దేశించిన ఒక ప్రసిద్ధ ఇంజెక్షన్ బ్యూటీ ట్రీట్‌మెంట్‌ను బొటాక్స్ అంటారు. వైద్యులు ముందుగా ముఖంపై నంబింగ్ క్రీమ్ రాస్తారు. బొటాక్స్ చేయడానికి నిర్దేశించిన సూదిని ఉపయోగించి చర్మం మీద ఇంజెక్షన్ చేస్తారు. ఈ ప్రక్రియ 20 నిమిషాల నుంచి 30 నిమిషాల వరకు సమయం తీసుకుంటుంది.

అయితే బొటాక్స్ ట్రీట్‌మెంట్ తీసుకుంటే జీవితకాలం చర్మం యవ్వనంగా ఉంటుందని అనుకుంటే పొరపాటే. బొటాక్స్ ఇంజెక్షన్ ట్రీట్మెంట్ 8 నుంచి 12 నెలల వరకు ఉంటుంది. ఈ ట్రీట్‌మెంట్‌తో ప్రయోజనాలు ఉన్నట్టే ప్రతికూలతలు కూడా ఉంటాయి.

ప్రయోజనాలు..

1. బొటాక్స్ ట్రీట్‌మెంట్ చర్మాన్ని యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. చర్మం కాంతివంతంగా మారుతుంది.
2. బొటాక్స్ ఇంజెక్షన్ ట్రీట్‌మెంట్‌ను నుదుటిపైన, కళ్ల పైన ముడతలు తగ్గించడానికి ఉపయోగిస్తారు.
3. బొటాక్స్ ట్రీట్‌మెంట్‌తో ముఖంపై అధికంగా చెమటపట్టే సమస్య కూడా తగ్గుతుంది.
4. బొటాక్స్ ట్రీట్‌మెంట్ వల్ల కళ్ల కింద నల్లని వలయాలు తగ్గుతాయి. కళ్ల కింది నల్లని వలయాలు తగ్గించుకోవడానికి చాలామంది బొటాక్స్ ట్రీట్‌మెంట్ తీసుకుంటారు.

ప్రతికూలతలు

1. బొటాక్స్ ట్రీట్‌మెంట్ తీసుకోవడం వల్ల కొందరిలో తలనొప్పి లాంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా మైగ్రెయిన్ సమస్య ఉన్నవారిలో బొటాక్స్ ఇంజెక్షన్ వల్ల తలనొప్పి వచ్చే అవకాశాలు ఎక్కువ.
2. ముఖం, పెదవులు, గొంతు వంటి ప్రదేశాలలో తీవ్రమైన వాపు, అలెర్జీ లాంటివి కూడా బొటాక్స్ ట్రీట్‌మెంట్ వల్ల వస్తాయి.
3. బొటాక్స్ ట్రీట్‌మెంట్ కొన్నిసార్లు శ్వాస సమస్యలు కలిగిస్తుంది. అయితే సమస్యకు పరిష్కారం కూడా ఉంటుంది.

ఖర్చెంత. : బొటాక్స్ ట్రీట్‌మెంట్ ఖర్చు ఒక్కో దేశంలో ఒక్కో విధంగా ఉంటుంది. భారతదేశంలో అయితే బొటాక్స్ ట్రీట్‌మెంట్ ఖర్చు రూ.15 వేల నుంచి రూ.36 వేల మధ్య ఉంటుంది.

# నోటి దుర్వాసన ఇబ్బంది పెడుతోందా.. రోజూ ఉదయాన్నే ఈ పని చేయండి..!



మీరు ఎంత శుభ్రత పాటించినా, రోజూ ఉదయాన్నే శుభ్రంగా బ్రష్ చేసుకుంటున్నా నోటి నుంచి దుర్వాసన వస్తున్నదా..? ఈ సమస్య మీ ఒక్కరిదే కాదు.చాలా మందిని వేధిస్తున్నది. మీ నోటి దుర్వాసన కారణంగా ఎదుటి వ్యక్తులు మీకు దూరంగా ఉండి మట్లాడుతారు. ఇది మీకు అవమానంగా అనిపిస్తుంది. మరి ఇలాంటి సమస్య ఉండకూడదంటే మీరు కొన్ని చిట్కాలు పాటించాలి. దాంతో నోటి దుర్వాసన సమస్య నుంచి మీరు సులభంగా బయటపడవచ్చు.

చిట్కాలు

పుష్కలంగా నీళ్లు తాగాలి

నోటి దుర్వాసన సమస్య వేధిస్తున్నట్లయితే ఆ సమస్య పరిష్కారం కోసం రోజూ పుష్కలంగా నీళ్లు త్రాగాలి. నీళ్లు ఎక్కువగా తాగి మూత్ర విసర్జన చేస్తుండటం ద్వారా కడుపులోని మలినాలు తొలగిపోతాయి. దాంతో నోటి నుంచి దుర్వాసన రాకుండా ఉంటుంది.

లవంగం నమలాలి

ఉదయం బ్రష్ చేయగానే ఒక గ్లాస్ నీళ్లు తాగాలి. ఆ తర్వాత ఒక లవంగం నోట్లో వేసుకుని నమలాలి. ఇలా చేయడం వల్ల కూడా నోటి దుర్వాసన దూరమవుతుంది. అంతేకాదు ఉదయాన్నే ఖాళీ కడుపుతో లవంగాలను నమలడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి.

కొబ్బరి నూనె వాడాలి

నోటి దుర్వాసనను పోగొట్టడంలో కొబ్బరి నూనె కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఉదయాన్నే నోట్లో కొద్దిగా కొబ్బరి నూనె పోసుకుని, కాసేపు పుక్కిలిపట్టి ఆ తర్వాత నోరు కడిగేసుకోండి. ఇలా చేయడంవల్ల కూడా నోటి దుర్వాసన తగ్గుతుంది.

మస్టర్డ్ ఆయిల్‌తో మర్దన

ఆవనూనెలో ఉప్పు కలిపి వేళ్లతో చిగుళ్లను బాగా మసాజ్ చేయాలి. ఇలా చేయడం ద్వారా కూడా నోటి దుర్వాసన తగ్గుతుంది. అంతేగాక మీ దంతాలు కూడా మిలమిలా మెరుస్తాయి.

పుదీనా ఆకులు

అదేవిధంగా రోజులో ఎప్పుడైనా వీలు చేసుకుని పుదీనా ఆకులను నమలండి. పుదీనా నమలడం ద్వారా కూడా నోట్లో నుంచి వచ్చే దుర్వాసన తగ్గుతుంది. పైగా ఇది నోటిని చల్లగా కూడా ఉంచుతుంది.

# పల్లీలే.. పరమౌషధం!



పల్లీలు.. 'పేదవాళ్ల బాదం'గా గుర్తింపు పొందాయి. ఖరీదైన బాదం గింజల్లో లభించే అన్ని రకాల పోషకాలు.. ఈ పేదోళ్ల పల్లీల్లోనూ దొరుకుతాయి. ఒకరకంగా చూస్తే..తక్కువ ధరలో, ఎక్కువ లాభాలు అందించేవి.. పల్లీలే! బాదం, పల్లీలు.. రెండిటిలోనూ క్యాలరీలు అధికంగా ఉంటాయి. 100 గ్రా. బాదం గింజల్లో 579 క్యాలరీలు లభిస్తే.. అదే 100 గ్రా. పల్లీలు తింటే 587 క్యాలరీలు శరీరానికి అందుతాయి. పల్లీల్లో 16% ప్రొటీన్లు ఉంటే.. బాదంలో 14% కనిపిస్తాయి. కొలెస్ట్రాల్.. పల్లీల్లో 71% ఉంటే బాదంలో 73% ఉంటుంది.

ఇక కార్బొహైడ్రేట్ల విషయానికి వస్తే.. రెండిటిలోనూ సమానంగా 13 శాతం లభిస్తాయి. ప్రొటీన్లు, పిండిపదార్థాలు, కొవ్వులు.. పల్లీలు, బాదం రెండిట్లోనూ ఇంచుమించు సమానంగానే లభిస్తాయి.అన్నీ సమానంగా ఉన్నా.. ధరలో మాత్రం బాదంతో పోలిస్తే పల్లీలు అగ్గువకు దొరుకుతాయి. కాబట్టి, రోజూ బాదం తినలేనివారు.. దాని స్థానంలో నానబెట్టిన పల్లీలు తీసుకోవచ్చు. తక్కువ ఖర్చుతోనే.. బాదంతో సమానమైన లాభాలను పొందొచ్చు.

# వంటింటి స్పాంజ్ బ్యాక్టీరియా పుట్ట

మనకు విరేచనాలు, జ్వరం లాంటివి తలెత్తినప్పుడు సాధారణంగా కలుషిత ఆహారం, కలుషిత నీటి వల్ల వచ్చిన రోగాలని పొరబడుతుంటాం. అంతేతప్ప వాటికి మూలం వంటింట్లో పాత్రల్ని కడిగే స్పాంజ్‌గా అనుమానించం.కానీ, స్పాంజ్ మన ఆరోగ్యానికి హాని కలిగించే వివిధ రకాలైన బ్యాక్టీరియాకు నెలవని ఓ అధ్యయనం వెల్లడించింది. కాబట్టి స్పాంజ్‌ను ఎలా వాడాలో తెలుసుకుని ఉండాలి.వంటగదిలో ఉండే స్పాంజ్ టాయిలెట్ బౌల్ కంటే ఎక్కువ బ్యాక్టీరియాకు ఆశ్రయంగా ఉంటుందట. అంటే టాయిలెట్ కంటే సూక్ష్మక్రిములతో నిండిపోయిన స్పాంజ్ మన ఆరోగ్యానికి ఎక్కువ హాని కలిగిస్తుందన్నమాట. అంకెల్లో చెప్పడం కష్టమే కానీ, మనం వాడే స్పాంజ్ మీద ఒక్క ఘనపు సెంటీమీటర్‌కు 54 బిలియన్ల బ్యాక్టీరియా ఉంటుందట. అలా మనం పాత్రల్ని కడిగే ప్రతిసారి స్పాంజ్ మనం వాడే వస్తువుల్ని కలుషితం చేస్తూనే ఉంటుంది. ఫుడ్ పాయిజనింగ్ ముప్పును పెంచుతూ ఉంటుంది. పైగా వంటగదిలో వాడే స్పాంజ్‌లు వాటి నిర్మాణం రీత్యా సహజంగానే సూక్ష్మజీవులు పెంపొందడానికి అనువుగా ఉంటాయని ఆ అధ్యయనం వెల్లడించింది.కలుషితమైన స్పాంజ్ ఓ మోస్తరు గ్యాస్ట్రో ఎంటరైటిస్‌తోపాటు మెనింజైటిస్, న్యుమోనియా, తీవ్రమైన జ్వరాలు, రక్త విరేచనాలు, కిడ్నీ సమస్యలు, ప్రాణాంతకంగా పరిణమించే ఫుడ్ పాయిజనింగ్ లాంటి తీవ్రమైన రోగాలకు దారితీయొచ్చు. మనం వండుకునే పదార్థాలను బట్టి స్పాంజ్‌ల మీద కాంపిబ్యాక్టర్, ఎంటరోబ్యాక్టర్ క్లోసే, ఈ.కొలి, క్లెబ్సియెల్లా, మోరాగ్జెల్లా ఓస్లోయెన్సిస్, సాల్మొనెల్లా, స్టెఫలోకోకస్, ఎసినెటోబ్యాక్టర్ తదితర బ్యాక్టీరియాలు పేరుకుపోతాయి.ఏం చేయాలి?బ్యాక్టీరియా ముప్పు తగ్గించుకోవాలంటే ఒకే స్పాంజ్‌తో వివిధ రకాలైన పాత్రలను కడగకూడదు. వేర్వేరు వాటిని ఎంచుకోవాలి. అంతేకాకుండా స్పాంజ్‌ను నిల్వ నీటిలో అలానే ఉంచేయకూడదు. బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మక్రిముల బెడద తగ్గించుకోవడానికి మైక్రోవేవ్‌లో రెండు నిమిషాల పాటు ఉంచాలి. దీంతో దాదాపు 99.9 శాతం బ్యాక్టీరియా నశించిపోతుంది. ఇక పాత్రలు కడిగేటప్పుడు చేతులకు డిష్ గ్లవుజులు వేసుకుంటే మంచిది.పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ స్పాంజ్‌లను వాడకూడదు. సెల్యులోజ్ ఆధారిత స్పాంజ్‌లను ఉపయోగించాలి. స్పాంజ్‌లు వద్దనుకుంటే స్క్రబ్ బ్రష్‌లు, సిలికాన్ బ్రష్‌లు, వేడినీటిలో ముంచి పాత్రల్ని కడగడం, వంటపాత్రల్ని తుడిచేందుకు, కడిగేందుకు వాడే డిష్ ర్యాగ్స్‌ను (బట్టలు) తరచుగా లాండ్రీకి ఇవ్వడం లాంటివి మంచి ప్రత్యామ్నాయాలుగా నిలుస్తాయి.

# ఆరోగ్యాన్ని తెంచుకు తిందాం.. సీతాఫలంతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో!

శ్రావణం వెళ్లింది. భాద్రపదం వచ్చింది. వినాయకుడి పాలవెల్లికి పచ్చిగా వేలాడే సీతాఫలాలు మళ్లీ వారానికల్లా తియ్యగా మారి నోరూరిస్తాయి. మధుర ఫలం అన్నపేరు మామిడి తర్వాత సీతాఫలానికే ఇవ్వాలన్నది ఈ పండు అభిమానుల డిమాండ్.



ఇంకోమాట చెప్పాలంటే రెంటికి రెండూ మధుర ఫలాలే%ౌ% అంటారు కూడా. లోపల నలుపు తెలుపులో కనిపించే ఈ పండు ప్రయోజనాలు మాత్రం హెూళీ రంగులంత వైవిధ్యం. ఆరోగ్యం చెట్లకు కాస్తుందా%ౌ% మనం సంపాదించుకోవాలిగానీ అన్నమాట మనకు నిజమే అనిపిస్తుంది. కానీ, సీతాఫలం విషయంలో మాత్రం దీన్ని కాస్త సడలించవచ్చు. నిజంగా చెట్టుకు తెంచుకు తిని ఆరోగ్యాన్ని సంపాదించుకునేలా బోలెడు పోషకాలు ఉన్నాయిందులో. యవ్వనంగా కనిపించేందుకు, రోగనిరోధక శక్తి పెంచుకునేందుకు, క్యాన్సర్లను నివారించేందుకు, ఒత్తిడిని చిత్తు చేసేందుకు ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ఈ పండులో పుష్కలంగా ఉండే విటమిన్-సి, యాంటి ఆక్సిడెంట్లు చర్మాన్ని నునుపుగా యవ్వనంగా ఉంచేందుకు, చర్మ కండరాలను బిగుతుగా ఉండేలా చూసేందుకు సాయపడతాయి.ఇందులో ఉండే విటమిన్ బి6 మూడ్ బూస్టర్‌గా ఉపయోగపడుతుంది. దిగులు, కుంగుబాటు, ఒత్తిడిలాంటి వాటిని దూరం చేస్తుంది.ఈ ఫలంలోని పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతాయి. ఒక కప్పు గుజ్జులో.. రోజువారీ తీసుకోవలసిన దాంట్లో 10 శాతం పొటాషియం, 6 శాతం మెగ్నీషియం ఉంటాయి. ఇవి గుండె కవాటాలను వెడల్పు చేసేందుకు తోడ్పడతాయి. దీనివల్ల అధిక రక్తపోటును నియంత్రించవచ్చు. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

ఇందులో పీచు పదార్థాలు ఎక్కువ. చక్కని జీర్ణ వ్యవస్థకు ఇవి తోడ్పడుతాయి. సీతాఫలంలోని కరిగే పీచులు మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు, తద్వారా జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడుతాయి.

ఈ పండులో ఉండే క్యాటచీన్, ఎపిక్యాటచీన్, ఎపిగాలో క్యాటచీన్ లాంటి ఫ్లేవనాయిడ్లు క్యాన్సర్ నివారణకు ఉపకరిస్తాయి. మూత్రాశయం, రొమ్ము, పొట్ట, పెద్దపేగు క్యాన్సర్లను నివారించడంలో బాగా సహకరిస్తాయి. ఇందులో ఉండే కారెనాయిక్ యాసిడ్ దీర్ఘకాలికంగా ఉండే వాపుల్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, గుండెజబ్బుల నియంత్రణలో ఉపయోగపడుతుంది. నిండైన రంగుల్లోసాధారణంగా మనం సీతాఫలాన్ని ఆకుపచ్చ రంగు చెక్కు, తెలుపు గుజ్జు, నలుపు గింజలతోనే చూస్తాం. కానీ ఎరుపు రంగులో ఉండే రెడ్ కస్టర్డ్ యాపిల్, ఊదా రంగులో ఉండే పర్పుల్ కస్టర్డ్ యాపిల్, నారింజ గులాబీల కలబోతగా కనిపించే పింక్ బ్లష్ రకాలు ఇందులో చూసేందుకు విభిన్నంగా కనిపిస్తాయి.ఉష్ణమండల, సమ సీతోష్ణమండల ప్రాంతాల్లో పండే వీటి శాస్త్రీయ నామం అనోనా స్వామోసా. ఈ పండ్లను నేరుగా తినడంతో పాటు జ్యూస్‌లు, స్మూతీలు, ఐస్‌క్రీంలు, మిల్క్ షేక్‌లు, స్వీట్ల తయారీలో వాడతారు. వీటి గింజల నూనెను తలకు ఉపయోగిస్తారు. చర్మ సౌందర్య ఉత్పత్తులు, గాయాలకు రాసే పూతల తయారీలోనూ వాడతారు.రావణుడు ఎత్తుకుపోయేటప్పుడు సీతమ్మ ధారాపాతంగా ఏడవడం వల్ల నేల మీద పడ్డ కన్నీటి బొట్ల నుంచి ఈ చెట్టు పుట్టడం వల్ల సీతాఫలం అని పిలుస్తారని ఓ జానపద కథ. వనవాస సమయంలో సీతమ్మ ఈ పండ్లను ఇష్టంగా తినడం వల్ల ఆమె పేరు వచ్చిందని మరో గాథ. చలవ చేసే స్వభావం ఉన్నది, చల్లగా ఉండే కాలంలో వచ్చేదీ కనుక శీ(సీ)తాఫలం అంటారనీ చెబుతారు.

# శ్వాస వ్యవస్థపై ఇన్‌ఫ్లూయెంజా పంజా

వానకాలంలో జ్వరాలు పీడించడం సహజం. వీటిలో ప్రధానంగా ఇన్‌ఫ్లూయెంజా ప్రభావం అధికంగా ఉంటుంది. శ్వాస వ్యవస్థలో భాగమైన ముక్కు, గొంతు, ఊపిరితిత్తులకు వైరస్ ఇన్ఫెక్షన్ కారణంగా ఇన్‌ఫ్లూయెంజా సంభవిస్తుంది.



దీన్ని క్లుప్తంగా ఫ్లూ అని పిలిచినప్పటికీ కొన్ని రకాలైన ఫ్లూ వైరస్‌లు పొట్టకు ఇబ్బందికరంగా ఉంటాయి. వీటి కారణంగా అతిసారం, వాంతులు లాంటి సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి శ్వాసవ్యవస్థకు సోకే ఫ్లూ, పొట్టకు సమస్యగా ఉండే ఫ్లూ వేర్వేరని గ్రహించాలి. ఇక ఇన్‌ఫ్లూయెంజా బారినపడిన చాలామంది తమంతట తామే కోలుకుంటారు. కానీ, కొన్ని సందర్భాల్లో మాత్రం దీనివల్ల తలెత్తే లక్షణాలు తీవ్రంగా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఇన్‌ఫ్లూయెంజా విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.

ఇన్‌ఫ్లూయెంజా వానకాలం, చలికాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల్లో ప్రధానమైంది. ప్రస్తుతం తెలంగాణలో సీజనల్ వ్యాధిగ్రస్తుల్లో దాదాపు 80 శాతం మంది ఇన్‌ఫ్లూయెంజా బాధితులే. సాధారణంగా వానకాలంలో పరిసరాలు చిత్తడిగా తయారవుతాయి. పైగా గాలిలో తేమ శాతం కూడా ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల వాతావరణంలోని వైరస్‌లు చురుగ్గా మారిపోతాయి. గాలిలో తేలుతూ ఉండే వైరస్‌లను శ్వాస ద్వారా పీల్చినప్పుడు మనుషులకు సోకుతాయి. ఫలితంగా ఆయా వైరస్‌లకు సంబంధించిన జ్వరాలు, జబ్బులు వస్తాయి. సాధారణంగా పొడి వాతావరణంలో వైరస్‌ల వ్యాప్తి తక్కువగా ఉంటుంది. కారణం వైరస్ బలహీనంగా ఉండి వాతావరణంలో కిందిభాగాన ఉంటుంది. ఎక్కువ దూరం ప్రయాణించలేదు.అంతే కాకుండా ఎవరైనా వైరల్ ఇన్ఫెక్షన్ ఉన్న రోగి తుమ్మినప్పుడు లేదా దగ్గినప్పుడు అతని నోటి తుంపర్ల నుంచి బయటికి వచ్చిన వైరస్ అక్కడికక్కడే కిందపడిపోతుంది. అదే వాతావరణం తేమగా ఉన్నప్పుడయితే వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంటుంది. ఇన్ఫెక్టెడ్ రోగి తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు నోటి తుంపర్ల నుంచి వైరస్ ఎక్కువ దూరం వ్యాప్తి చెందుతుంది. దీంతో ఒకరినుంచి మరొకరికి సులభంగా వైరస్ సోకుతుంది. కాబట్టి, ఒక ఇంట్లో ఎవరికైనా వైరల్ ఫీవర్ వచ్చిందంటే వెంటవెంటనే ఒకరి నుంచి ఒకరికి సోకుతుంది. అక్కడితో ఆగకుండా ఇరుగు పొరుగు ఇండ్లవారికి కూడా వ్యాపిస్తుంది. అలా వానకాలంలో ఇన్‌ఫ్లూయెంజా ప్రభావం అధికంగా ఉంటుంది.

ఇదో అంటువ్యాధి

ప్రస్తుతం రాష్ట్రంలో సీజనల్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. అందులో డెంగీ, చికున్‌గున్యా, ఇన్‌ఫ్లూయెంజా తదితర జ్వరాల కేసులే అధికంగా ఉంటున్నాయి. ఇకపోతే సాధారణంగా సీజనల్ వ్యాధులు అంత ప్రమాదకరమైనవేమీ కాదు. కానీ సకాలంలో చికిత్స తీసుకోకుండా నిర్లక్ష్యం చేయకూడదు. రిస్క్ ఎక్కువగా ఉన్నవాళ్లకు తీవ్రమైన ఇన్‌ఫ్లూయెంజా ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. ఇన్‌ఫ్లూయెంజా అనేది కరోనా తరహా అంటువ్యాధి. ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. ఫ్లూ ఉన్నవారు తుమ్మినా, దగ్గినా లేదా వారి నోటి తుంపర్ల ద్వారా ఇతరులకు వ్యాపిస్తుంది. ఇంట్లో ఒకరికి వస్తే దాదాపు అందరినీ చుట్టేస్తుంది. ఇన్‌ఫ్లూయెంజాలో 4 రకాలు ఉన్నాయి. అవి%ౌ

ఈ జాగ్రత్తలు తప్పనిసరి

సీజనల్ వ్యాధుల్లో 90 శాతం వరకు జాగ్రత్తలతో తప్పించుకోవచ్చు.
ముఖానికి మాస్క్ ధరించడం ద్వారా ఫ్లూ నుంచి రక్షణ పొందవచ్చు.
చేతులను తరచుగా శుభ్రంగా కడుక్కుంటూ ఉండాలి.
ఫ్లూ రోగుల నుంచి వైరస్ సోకకుండా భౌతిక దూరం పాటించాలి.
సాధ్యమైనంత వరకు చల్లటి పదార్థాలు తీసుకోకూడదు.
ఎప్పటికప్పుడు వండిన వేడివేడి ఆహారమే తినాలి.
ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తులు, ఆస్తమా, ఎలర్జిక్ వ్యాధులు ఉన్నవాళ్లు తెల్లవారుజామున, రాత్రి సమయాల్లో బయటికి వెళ్లకపోవడం మంచిది.
పిల్లలు, వృద్ధులను సాధ్యమైనంత వరకు వెచ్చని వాతావరణంలో ఉండేలా చూడాలి.

ఎ- రకం ఇన్‌ఫ్లూయెంజా

ఇది వానకాలం, చలికాలంలో ఎక్కువగా ప్రభావం చూపుతుంది. ఈ ఫ్లూ సోకిన వారిలో జలుబు, జ్వరం, దగ్గు, ఒంటి నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి.

బి- రకం ఇన్‌ఫ్లూయెంజా

ఇది కూడా చల్లటి వాతావరణంలో అంటే వానకాలం, చలికాలంలోనే ప్రభావం చూపుతుంది. దీని లక్షణాలు కూడా దాదాపు ఎ-రకం ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలనే పోలి ఉంటాయి. సాధారణంగా వానకాలంలో ఎ, బి రకం ఫ్లూలే అధికంగా వస్తుంటాయి.

సి- రకం ఇన్‌ఫ్లూయెంజా

ఈ తరహా ఇన్‌ఫ్లూయెంజా చాలా అరుదుగా వస్తుంది. అయితే ఇది పెద్ద ప్రమాదకారి కాదు.

డి- రకం ఇన్‌ఫ్లూయెంజా

ఈ రకం జంతువులకు సోకుతుంది. మనుషులకు రాదు.

వీరికి ప్రమాదకరం

సాధారణంగా ఇన్‌ఫ్లూయెంజా అనేది ఎవరికైనా ఓ వారం పది రోజుల్లో తగ్గిపోతుంది. అయితే, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిలో మాత్రం ఇది తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఎక్కువ. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, డయాబెటిస్, క్షయ (టీబీ), హెచ్ఐవీ, ఆస్తమా, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తదితర దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇన్‌ఫ్లూయెంజా ప్రమాదకరంగా మారడానికి ఆస్కారం ఉంది. లక్షణాలను బట్టి ఇచ్చే చికిత్స (సింప్టమాటిక్ ట్రీట్‌మెంట్)తోనే తగ్గిపోయినప్పటికీ సకాలంలో సరైన చికిత్స తీసుకోకపోతే వైరస్ గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు వంటి అవయవాలపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ఫలితంగా ప్రధాన అవయవాలు దెబ్బతిని ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంటుంది. అందుకని ఇన్‌ఫ్లూయెంజా లాంటి సీజనల్ జ్వరాలను నిర్లక్ష్యం చేయకుండా చికిత్స తీసుకోవడం శ్రేయస్కరం.

లక్షణాలు

తీవ్రమైన జ్వరం (100-104 డిగ్రీల వరకు ఉండవచ్చు)
దగ్గు, జలుబు
ఒళ్లు నొప్పులు
గొంతునొప్పి
ఆయాసం

పిల్లలు, వృద్ధులకు న్యుమోనియా ముప్పు

ఇన్‌ఫ్లూయెంజా బారినపడ్డప్పుడు ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు చాలా జాగ్రత్తగా ఉండాలి. దీని కారణంగా న్యుమోనియా దాడిచేసే ప్రమాదం ఉంటుంది. చిన్నారులు, వృద్ధుల్లో దీనివల్ల న్యుమోనియా వచ్చి ఊపిరితిత్తులు మొత్తం ఇన్‌ఫెక్ట్ అయిపోతాయి. దీంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడటమే కాకుండా సకాలంలో సరైన చికిత్స అందించకపోతే పరిస్థితి చేయిదాటిపోవచ్చు. ప్రతి పదిమంది ఇన్‌ఫ్లూయెంజా రోగుల్లో ఇద్దరు న్యుమోనియాకు గురవుతుంటారు. కాబట్టి ఇన్‌ఫ్లూయెంజాను తేలికగా తీసుకోకూడదు. లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలి. ఇన్‌ఫ్లూయెంజా నిర్ధారణకు త్రోట్ స్వాబ్ పరీక్ష చేస్తారు. దీని ద్వారా సోకింది ఏ రకం వైరస్ అనేది కూడా గుర్తించవచ్చు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794